నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

బుధవారం 19-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 67 రూ।। 6.00

# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-8




# మీ కంటే "రాబందుల నయం"!

చదలవాడ శ్రీనివాస్‌రావు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## సాయం చేసిన చదలవాడనూ ఇరికించారు.

## రుణమిచ్చిన బ్యాంకునే ముంచేశారు.

- దొంగలు తప్పించుకు తిరుగుతున్నారు!
- నిజాయితీ పరులైతే ఎందుకు దాక్కుంటున్నారు.
- తప్పు చేయకపోతే నిరూపించుకోవచ్చు.
- కార్మికుల కష్టం దోచుకోకపోతే దర్జాగా చెప్పేయొచ్చు.
- లెక్కలు తారుమారు చేసి, కోట్లకు కోట్లు తిన్నారు.
- అసలైన కార్మికులకు అన్యాయం చేశారు.
- నిబంధనలు అతిక్రమించి ప్లాట్లు అమ్ముకున్నారు.
- కార్మికులను ఉద్ధరిస్తున్నట్లు ఫోజులు కొట్టారు.
- ఆఖరుకు కార్మికుల కొంపలు ముంచారు.
- దర్జా వెలగబెట్టుకునేందు కార్మికుల కష్టమే దొరికిందా!
- కార్మికుల చెమట మీదనే బతకాలనిపించిందా!
- తప్పించుకొని తిరగడం గొప్ప కాదు.
- చేసిన తప్పుకు ఎన్నటికైనా శిక్ష తప్పదు.
- నీతులు చెప్పినట్లే గోతులు తీసిన వాళ్లు పెద్ద మనుషులు కాలేరు.
- మేం గొప్ప వాళ్లని చెప్పుకునే అర్హత అసలే లేదు.
- కార్మికుల సొమ్ము ఎప్పుడో దిగమింగారు.
- ఇంకా ఎంగిలి మెతుకుల ఆకలి తీరలేదా! మీ దన దాహం తీరదా!!

హైదరాబాద్,నేటిధాత్రి:

సినీ మోజులో, రంగుల ప్రపంచం కలల్లో తేలిపోవాలని, వెండి తెరమీద వెలిగిపోవాలని నిత్యం ఎంతో మంది హైదరాబాద్ చేరుకుంటారు. సినిమా అనేది ఓ మాయ అని తెలియదు. సినీ వినీలాకాశంలో అరమకరికలు తెలియని అమాయకులు ఎంతో మంది నిత్యం మోసపోతుంటారు. అసలు సినీ గతిని అర్థం చేసుకోకుండా, ఆ ప్రపంచం ఒక మాయాలోకమని తెలియక వస్తుంటారు. తమకు వున్న కళానైపుణ్యాలను ప్రదర్శించాలని కోటి కలలు కంటుంటారు. ఒకప్పుడు మద్రాసు చేరేవారు. ఇప్పుడు హైదరాబాద్ వస్తుంటారు. అభంశుభం తెలియని వాళ్లంతా సినీ తరమంతా మచ్చలేని వాళ్లని, కల్మషం లేని వాళ్లని అనుకుంటారు. సినిమాలో చూపించేదంతా నిజమనుకుంటారు. సినీ కథల్లో కనిపించే ఆదర్శం వారి జీవితాల్లో వుంటుదను కుంటారు. అలా కళలను నమ్ముకొని, వెండి తెరను ఏలుతున్న కళాకారులను నమ్ముకొని వచ్చి జీవితాలు ఆగం చేసుకుంటారు. అలాంటి వారిని ఆదరించినట్లు నమ్మించి మోసం చేసేవాళ్ల కోకొల్లలు వుంటారు. వాళ్లంతా పైకి ఎంతో పెద్ద మనుషులుగా కనిపిస్తారు. కాని వాళ్లే కార్మికుల కష్టం దోచుకుంటారు. వారి రక్తాన్ని జగలుగా మారి పీల్చికుంటారు. సినిమా రంగంలో సినిమాకు అవసరమైన అన్ని రంగాలలో ఎంతో మంది కార్మికులు వుంటారు. ఒక్కసారైనా తెరమీద కనిపించాల నునేవారు కొందరు. జీవితంలో ఒక్క సినిమాకైనా పనిచేయా లనుకునేవారు కొందరు. సినిమా అన్న లోకంలో ఏపనిచేసినా ఫరవాలేదు అనుకునేవారు కొందరు. ఇలా ఇరవై నాలుగు క్రాఫ్టుల్లో నిత్యం వేలాది మంది పనిచేస్తుంటారు. అందులో చాల మంది వెట్టిచాకిరి చేస్తుంటారు. ఒక్క ఛాన్స్ అనుకుంటూ జీవితమంతా ఛాన్సులు లేకుండా పోయేవాళ్లు చాలా మంది వుంటారు. అలా సినిమాను నమ్ముకొని జీవితమంతా ఎదురుచూసేవారిలో కొందరు అప్పుడప్పుడూ అక్కడ దొరికే పనిని కూడా దైవంగా భావించి పని చేసేవాళ్లుంటారు. వారిని కూడా అటు సినీ వర్గాలు ముంచేస్తూనే వుంటాయి. శ్రమను దోచుకుంటూనే వుంటాయి. మరో పక్క వారు చేసిన కష్టాన్ని దోచుకునేవారు కూడా కాచుకొని కూర్చుంటారు. ఆఖరుకు నిలువు దోపిడీ చేసేవారు కూడా వుంటారు. అలాంటి దోపిడీకి చేసిన వాళ్లు అక్కడే వెలిగిపోతుంటారు. దోపిడీకి గురైన వారు కొడిగట్టిన దీపంలా అక్కడే మిణుగురు పురుగుల్లా తిరుగుతుంటారు. అలాంటి వారిని మోసం చేసిన రాబంధులు అక్కడే తిరుగుతుంటారు. అలా దోపిడీ గురై జీవిత కాలం సొంత ఇంటి కోసం చకోర పక్షుల్లా ఎదురుచూసే వారు చూస్తూనే వున్నారు. ఆశతోనే బతుకుతున్నారు. వాళ్ల ముందే అసలు సినిమాకు సంబంధం లేని వాళ్లెంతో మంది చిత్రపురిలో నివాసముం టున్నారు. ఇదెలా సాధ్యం? అని సామాన్యుల కు అర్థంకాని మాయా ప్రపంచం అక్కడే వుంది. మహానగరంలో మాయగాళ్లు అక్కడే వున్నారు. పెద్ద మనుషులుగా ఇప్పటికీ చెలామణి అవుతూనేవున్నారు. సుద్దపూసులుగా తమను తాము సెల్ఫ్ డబ్బాలు కొట్టుకుంటారు. కార్మికుల చెమటను జుర్రేస్తుంటారు. చిత్రపురిలో చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తూ దశాబ్దాల తరబడి దోచుకుతింటున్నారు. సొసైటీ పేరుతో కార్మికుల సొమ్మంతా దిగమింగేస్తున్నారు. పట్టించున్నవారు లేరు. పాలకులకు పట్టదు. అడిగిన వారికి మాటకు విలువండదు. ఎవరూ తోడు రారు. ఆదిరించేవారు కరువు. సినీ పెద్దల దాకా చేరదు. పెద్దల ముసుగేసుకున్నవారే దోచుకుంటుంటే పట్టించుకునేందుకు ఎవరికీ ధైర్యం చాలదు. ఇలాంటి పరిస్థితుల్లో సగటు కార్మికుని వేధన అరణ్య రోధన కాకుండా ఎలా వుంటుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

### సాయం చేయబోయి ఇరుక్కున్న చదలవాడ:

కార్మికుల ఇంటి కల నెరవేర్చాలన్న సదుద్దే శ్యంతో సొసైటీ గద్దల మాటలు నమ్మి చదలవాడ శ్రీనివాస్‌రావు నిండా మునిగి పోయారు. కార్మికులకు ఇండ్లు కోసమంటూ ఆయన వద్ద కోట్లాది రూపాయలు అప్పులు చేశారు. కాని ఇలాంటి భూముల తనకాతో అప్పు ఇవ్వకూడదన్న సంగతి శ్రీనివాస్‌రావు తెలిసి ఇచ్చారా? తెలియక ఇచ్చారా? అన్నది తెలియదు. కాని కార్మికులకు సాయంచేయ బోయిన ఆయనను కూడా ఇరికించారు. నాన్‌బెయిలబుల్ కేసులు నమోదైన చిత్ర పురి సొసైటీ సభ్యులు తప్పించుకు తిరుగు తున్నారు. ఎంత కాలం తప్పించుకుంటారు? కార్మికుల శాపాలు వృధాపోవు. ఖర్మ ఫాలోస్ అని చెప్పే సినిమా డైలాగ్ నిజం కాకపోదు.

మిగతా 6వ పేజీలో

20 YEARS ANNIVERSARY
# నేటిధాత్రి
నిష్పక్షపాత వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

బుధవారం 19-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 67 రూ॥ 6.00


## ఆరు నెలలుగా అల్లాడిపోతున్నాం

### తాగడానికి నీళ్లు రావడం లేదని అధికారులను నిలదీసిన మహిళలు



మహబూబాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చింది అనే మాట రాష్ట్రంలో రోజు ఏదో ఒక చోట నిరూపిత మవుతూనే ఉంది. ప్రజా పాలనల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సమస్యలను గాలికొదిలేసి పార్టీ ఫిరాయింపు పనుల్లో నిమగ్నమైంది. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సాగు, తాగు నీళ్ల కోసం అల్లాడిపోతున్నారు.

తాజాగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట ఎస్టీ కాలనీ హేమ్లా తండాలో మిషన్ భగీరథ నీళ్లు ఆరు నెలల నుంచి రావడం లేదని మహిళలు అధికారిని రోడ్డుపై నిలదీశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిం చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ట్యాంకర్లతో నైనా తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.




## అసలు రైతులను గుర్తించే పనిలో ప్రభుత్వం

- పెద్దుల, పెత్తందార్లు, అధికారుల భూములకు నో
- రుణమాఫీకి ముందే లెక్కతేల్చనున్న సర్వే

హైదరాబాద్,నేటిధాత్రి:
రైతుభరోసా మాదిరే రుతు రుణమాఫీకి కూడా విధివిధానాలు రాబోతున్నాయి.

7 లో




- ఐటిఐలను ఐటిసిలుగా మార్పు
- టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకు ఒప్పందం
- విద్యార్థుల్లో ఆధునిక నైపుణ్యాలను కల్పించే లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- మల్లేపల్లి ఐటిఐ అధునీకరణ కేంద్రానికి శంకుస్థాపన

## ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ



హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తానని అన్నారు. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ. 2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యతని అన్నారు. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి. ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ. 2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.





## గుత్తాపై గుర్రుగా ఉన్న గులాబీ బాస్

- మండలి ఛైర్మన్‌గా గుత్తాను తొలగించే ఎత్తులు
- పండలిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పై ఎత్తులు

హైదరాబాద్,నేటిధాత్రి:
ఎన్నికల హడావిడి ముగియడంతో ఇక రాజకీయ ఎత్తులు,పైఎత్తులకు తెలరలేవనుంది. ఎవరు ఎటువైపు ఉ

7 లో

## కేసీఆర్‌పై, బీఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం



- విచారణల పేరుతో పాలన పక్కదారి
- కేసీఆర్‌ను అరెస్ట్ చేయించే తొందరలో బీజేపీ
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,నేటిధాత్రి:
గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లాలన్న స్వార్థ రాజకీయంతో విచారణ కమిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. పాలన పక్కన పెట్టి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నాలుగు అంశాల్లో ఎక్కడా చిన్న తప్పు లేదని, ఒక్క రూపాయి కూడా నష్టం జరగలేదని అర్థమైందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్‌తో మీడియా సమావేశం పెట్టించి గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలు చెప్పించారని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలివి తక్కువతనం, మూర్ఖత్వంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీకు తొందరగా ఉన్నట్లుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వేరు కాదని... సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి పని చేస్తున్నారని ఐదేళ్లుగా చెబుతున్నామని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు, ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి. కమిషన్‌కు ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు ఉ ండరాదు. దురదృష్టవశాత్తూ కమిషన్ తన ఉద్దేశాన్ని ముందే బయట పెట్టింది. వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణకు అంగీకరించి ఉండాల్సింది కాదు. కేసీఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని చెప్పి... రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు లీకులు ఇచ్చింది. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో రూ. 6000 కోట్ల నష్టం కాదు.. అంతకు మించి లాభం జరిగింది. లీకులను సమర్థించేలా కొందరితో ఈ రోజు మాట్లాడించారు. 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్‌ఘడ్‌కు రూ. 7000 కోట్లు చెల్లిస్తే రూ. 6000 కోట్ల దుర్వినియోగం ఎలా అవుతుంది?. ఛత్తీస్‌ఘడ్‌కు సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో ఎక్కువ ధరకు కొన్నారు. నష్టం జరిగిందని ఇప్పుడు అంటున్నారు. మరి ఛత్తీస్‌గడ్ ఒప్పందం లేకపోతే 17 వేల మిలియన్ యూనిట్లకు 17 వేల కోట్లు కట్టాల్సి వచ్చేదని జగదీష్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతం నుంచి కరెంట్ తీసుకోకుండా కేసీఆర్ ఫెయిల్ అయితే మళ్లీ సమైక్య రాష్ట్రంలో కలపాలన్నది వీరు కుట్ర. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే... తెలంగాణ లేకుండా చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, పదవుల్లో ప్రతి అక్షరంలో కేసీఆర్ పేరు ఉంది. కేసీఆర్‌కు మసి పూయాలన్న చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు మీడియా సమావేశం పెట్టి చెప్పలేదు?. దొంగలుగా చీకట్లో ముసుగులు వేసుకొని ఎందుకు వ్యవహరిస్తున్నారు. రూ. 6000 కోట్ల నష్టం అన్న కథనాల్లో ప్రతి అక్షరం అబద్ధమే. అవినీతి జరిగితే రమణ్‌సింగ్, కాంగ్రెస్ సీఎంలకు ఇచ్చారా? నల్గొండ జిల్లాలో విద్యుత్ కేంద్రం ఎందుకు పెట్టారని ఎవరైనా ప్రశ్నిస్తే ఖబర్దార్. నల్గొండ జిల్లా తెలంగాణలో లేదా కోదండరాంకి నల్గొండ కనిపించడం లేదా నల్గొండ జిల్లా దద్దమ్మ నేతలు నాటి లాగే ఇప్పుడు కూడా నోరెత్తకుండా వ్యవహరిస్తున్నారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు' అని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. నాడు ఛత్తీస్‌గడ్ నుంచి రూ. 3.90కి యూనిట్ విద్యుత్ కొనకముందు జజ్జర్ నుంచి రూ. 17 రూపాయలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వాళ్లం. టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం సూటిగా సమాధానం చెప్పాలి, డొంక తిరుగుడుగా మాట్లాడొద్దు. దొంగలతో చేతులు కలిపి ఉన్న ఈర్ష్యను చాటుకుంటున్నారు. హైదరాబాద్‌లో గతంలో విద్యుత్ కోతలతో లక్షల జనరేటర్లతో వచ్చిన శబ్ద, వాయు కాలుష్యం ఎంత? ఎంత మంది క్యాన్సర్ బారిన పడి ఉంటారు. మణుగూరు విద్యుత్‌తో హైదరాబాద్‌లో కోతలు పోయి జనరేటర్లు బంద్ కావడం వల్ల ఎంత మేలు జరిగిందో ప్రజలు ఆలోచించుకోవాలి. తమకు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఆదాయం వచ్చిందని ఛత్తీస్‌ఘడ్ అంటుంటే కేసీఆర్ తెలంగాణకు ఎలా అన్యాయం చేశారు..? గతంలో యాదాద్రి విద్యుత్ కేంద్రం బంద్ చేయిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి... రోషం ఉంటే ప్రారంభోత్సవానికి పోకూడదు. కోదండరాం చిన్న పదవి కోసం ఆశ పడి దొంగలకు మద్దతు పలుకుతున్నారు. ఎమ్మెల్సీ పదవి కోసం కోదండరాం పాకులాడుతున్నారని జగదీష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు

### విద్యుత్ కోతలను నిరసిస్తూ సబ్ స్టేషన్ ముట్టడించిన గ్రామస్తులు

ఆదిలాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలను నిరిస్తూ ప్రజలు ఆందోళన బాటప డుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అంధకారంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో విద్యుత్ కోతలు నిరసిస్తూ గ్రామస్తులు సబ్ స్టేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు.

కరెంటు కోతలు ఎందుకు విధిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. రాత్రి సమయంలో ఎక్కువగా కరెంటు లేకపోవడంతో తాము ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని, గతంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. కాగా, పైనుంచి విద్యుత్ సరఫరా జరగడం లేదని అధికారులు గ్రామస్తులకు సూచించారు.



## కొత్త సారధి వేటలో బీజేపీ

- తెరపైకి పులువురు నేతల పేర్లు
- అసెంబ్లీ, పార్లమెంట్ గెలుపుతో సమర్థనేత కోసం చూపు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం

7 లో



## సింగరేణి ఉద్యోగులకు హెచ్చరిక.. డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటే

- అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు
- క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు
- భూగర్భ గనుల్లో అధికారులు రోజూ పని ప్రదేశాలు తనిఖీ చేయాలి
- కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే
- సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ

7 లో

## కేబుల్ బ్రిడ్జి ఎవరి కోసం వచ్చిందో తెలుసు



కరీంనగర్,నేటిధాత్రి:
బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకు పడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని.. నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు.

స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవపల్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు.

## బ్యాలెట్‌తోనే ఓటింగ్ జరగాలి



హైదరాబాద్,నేటిధాత్రి:
సార్వత్రిక ఎన్నికలపై టెస్లా అధినేత ఎలాన్ మాస్క్ చేసిన కామెంట్ల దుమారం కొనసాగుతోంది. పోలింగ్ జరిగే సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు హ్యాకింగ్ జరుగుతున్నాయని కామెంట్ చేశారు. మాస్క్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఏకీభవించారు. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలానే జరిగి ఉంటాయని సందేహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై పార్లమెంటరీ కమిటీ లేదంటే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అప్పుడే నిజ నిజాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు.



## సీఎం ఇంటిని ముట్టడిస్తాం

### కొల్లి నాగేశ్వర్ రావు

హైదరాబాద్ ,నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ పెంచాలని, లేని పక్షంలో సీఎం రేవంత్ ఇంటిని ముట్టడిస్తామని ఏఐడీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్ రావు హెచ్చరించారు. వికలాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐడీఆర్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి కొల్లి నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ. 4 వేల నుంచి రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు రూ. 2 వేల నుండి రూ. 4 వేల వరకు పెన్షన్ పెంచుతామని చెప్పి 6 నెలలు గడుస్తున్న ఇప్పటికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే పెన్షన్ల పెంపుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన మాదిరిగానే వికలాంగులకు కూడా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంది శ్రీనివాస్, మహంకాళి రవీందర్, పులిపాటి శ్రీనివాస్, శంకర్, గోవింద్ రాజు, సమంత, బాలకృష్ణ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

Scan QR to hear and read this news in our Netidhatri

Wednesday 19-6-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 67 Rs 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




# Unprecedented Land Grabbing In Unruly Manner

## •Survey Number 327 is under grabbing









- Why indifferent towards correcting the mistake of previous Government?
- Why there is no action on the crime committed in Sheikpet Survey Number 327 land?
- Why the government reluctant to take possession of this land?
- Now plots being made and selling to innocent people continued without any resistance
- Why MLA Maganti Gopinath playing his dual role?
- While in opposition Revanth Reddy raised the issue of this land grabbing
- Now why he is indifferent towards this issue
- How government can keep silent on this unofficial land grabbing?
- Why there is no punishment on those who registered lands in unjust manner?
- Why there is no preventive action on who are doing real estate business

HYDERBAD,NETIDHATHRI:

That is government's land! Some people who indulged in corrupt practices registered such land in their name in illegal manner. Now these people are doing real business in this land and earning crores of rupees. Really speaking they turned this land business into Maphia. Such type of land grabbing activities took place in unprecedented manner in the tenure of previous Governments. Some business personalities with the support of political leaders indulged in threatening activities on officials and forced them to register such government lands in the name of them. These people became like, can occupy any government land that fell in their eyes. Those occupied such lands continue to sell them making plots or constructing apartments to innocent people became a common practice. All types of care will be taken by political leaders who involved in such illegal activities behind the screen from preventing their names exposing! Like that the role of political leaders never comes out and those registered such lands, will continue to sell them to innocent people. Finally those who purchased such plots or flats remain victims for other people's fraudulent activities. The previous rulers always used to say that lands are not available to distribute but lands are become available for them to allocate to their trusted people. Crores of business is being run on those lands the profits will be shared by those who involved. Like that by selling the government land the fraudulent people are accumulating wealth. This is one type illegal activity run by those influential people remain in behind the screen, who used to say in open that they will prevent the fraudulent activities involved in land transactions. Unfortunately such people have done all mischiefs under the shadow of 'Dharani'. Now Rs. 3000crore worth of such land illegally had gone into such fraudulent people who earned enormous amount of money. Whose land has been occupied and whom they are selling is not known to anybody. With the confidence that government is in their hand they have done all these illegal activities without any fear.

Once Shaikpet remained as hamlet of Hyderabad. Now it became the heart of the city. Large extent of government lands present in Shaikpet area. This is the reason since united Andhrapradesh rule these lands continued to be occupied gradually by the people who are influential in the government. It reached to peak stage under the rule of previous government. Those persons who have good relations with ruling party leaders began to occupy those lands and gradually became rich by accumulating enormous wealth. In this same way some people formed a society in Shaikpet and keep their eye on survey number 327 lands. They gradually began to grab those lands. MLA Maganti Gopinath at first tried to resist this illegal activity and opposed the society saying this land belong to government. He also took the vow to protect the land from occupations by some people. Unfortunately the society people made him silent with prevaricating him. With this MLA began to extend his cooperation with them. During BRS government tenure, KTR once happened to came to Sheikpet to launch city hospital. Some society members told him about this land in secret and Maganti Ravindranath also supported them. Immediately one special G.O. had been issued and instructions regarding this sent GHMC Commissioner. After telephoning to concerned Taisildar, that particular land registered in the name of those persons. Then silently those who had involved collected their shared amount. Observing this the people belong to this area had tried to prevent this by saying this land belong to government. At one stage they resort to agitate against it. This issue reached to Revath Reddy who was then opposition leader. He reached the land and inquired about facts and immediately conducted press meet and announced that he is going to start a movement against this illegal occupation of this land. Now he became Chief Minister. When he was in opposition, it was said that the cost of this land around Rs.2000crors. Now the rate has risen to Rs.3000crores. Being the Chief Minister of the State Revanth Reddy has the responsibility to protect the land by taking possession of it. Previous Government had not allocated lands to poor as it promised during election campaign. Instead it handed over such lands in the hands of business people. For that purpose number of dark agreements made with them. Present government has full information regarding this land. It also has thorough understanding on those who have background role on this illegal activity. Present Chief Minister Revanth Reddy once raise his voice against this land grab activity. Now the time has come for him to take proper action against those who involved in this illegal thing. When government has total information regarding this entire fraudulent activity, there is no need for it to wait. It has to resort to take action without doing any late. We can understand that Revanth Reddy now busy with PCC activities and administrative matters. But now time came for him to take stern action against these Shaikpet lands. The government has not hesitating to take those lands allocated to poor, for laying roads and public works. Then it is reasonable to take possession of those lands illegally transferred in favour of some people and sold out in fraudulent manner. At the same time Government shall have to take stern action against those fraudulent persons who indulged in these activities. People belong to this area are demanding the same. It is being said that this land cost increased to Rs.3000crors which is huge amount. If the Government successfully regain this land, it can secure Rs.3000crore property that can be used for public benefit. This act will also remain a warning to such fraudulent people which inflict fear among them against further indulging in such activities. Otherwise number of such people will grow and create headache to common people as well as to government. The government stern action also protects those common people against felling in the trap of those leaders. At the same time the lands of common people also get protected. On previous occasions some ministers tried to occupy the lands belong to tribal people and faced defeat in the subsequent elections. Like that people expressed their anger in the form of votes. At this juncture, the present government shall act in impartial way and do justice to the people. Then it will gain the confidence of the people that facilitates its victory in coming elections.

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
19-06-2024 బుధవారం

## వనపర్తిలో చెత్త పన్ను వసూలు చేయరాదు

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో సంవత్సరం నుండి గృహాల వారితో వ్యాపార సముదాయాలు హెూటల్స్ వారితో మున్సిపల్ అధికారులు చెత్త పన్ను వసూలు చేస్తున్నారని అఖిల పక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ సీపీఐ నాయకులు గోపాలకృష్ణ బొడ్డు పల్లి సతీశ్ శివ రమేష్ఆందోళన వ్యక్తం చేశారు ప్రతి సంవత్సరం ఇంటి పన్ను షాపుల పన్ను కట్టే దానిలో అన్ని కలుపుకొని మున్సిపాలిటికి ప్రజలు పన్నులు చెల్లిస్తున్నారని వారు పేర్కొన్నారు. గద్వాల్ మున్సిపాలిటీలో చెత్త పన్ను వసూల్



ఎత్తివేసారని వనపర్తి లోచెత్త పన్ను వసూలు చేయరాదని డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

**జమ్మికుంట, నేటిధాత్రి :**
విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతిచెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని తనుగుల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం%ఔ% గ్రామానికి చెందిన మూల ప్రభాకర్ కు చెందిన ఒక గేదె, పైడిపల్లి సంపత్ కు చెందిన ఒక గేదె మేత కోసం పొలం వైపునకు వెళ్లాయి. గేదెలు మేత మేస్తున్న సమయంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో షాక్ గురై అక్కడిక్కడే మృతిచెందాయి. గేదెల యజమానులు మంగళవారం వాటికోసం వెతుకుతుండగా గ్రామ శివారులో తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెలను గుర్తించారు. ఈ గేదెల విలువ సుమారు రూ. 1.20 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. పాడి గేదెలు మృతిచెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరి



హారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

## కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో రూ.135 లక్షలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవనం, అదనపు తరగతి గదులను మంగళవారం రోజున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి, టెంకాయ కొట్టి ప్రారంభించారు. అంతకుముందు కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినీలు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జీఎస్సార్ కు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. అనంతరం పలు తరగతి గదులను ప్రిన్సిపాల్, అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థినీలు ఆడుకు



నేందుకు ఆట స్థలం లేదని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సానుకూలంగా స్పందించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, పలువురు విద్యార్థినీలకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాలికల విద్య, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కస్తూర్బాగాంధీ విద్యార్థినీలు ప్రాథమిక దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని సాధనకు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి మధు వంశీ, ఎంపిటిసిలు అనీల్, పద్మ కాంగ్రెస్ గ్రామ మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే జాబ్ మేళా

**గంగారాం, నేటిధాత్రి :**



ములుగు నియోజకవర్గంలోని గంగారం మండల, ఎంపీపీ సువర్ణపాక సరోజనజగ్గా రావు మాట్లాడుతు గంగారం మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, ఉప- సర్పంచ్ లు నిరుద్యోగ యువతీ యువకులకు గతెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో ఈ నెల 19/06/2024 రోజున ఇంచర్ల గ్రామం ములుగు జిల్లాలో 58 ప్రవేట్ కంపెనీలతో పాల్గొంటాయని, 7వ తరగతి నుండి డిగ్రీ వరకు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి సమన్వయం చేసుకొని మెగా జాబ్ మేళా నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందన్నారు మన గంగారం మండలం యువకులను అధిక మొత్త%శీ%లో పాల్గొనే విధంగా కృషి చెయ్యాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికపై చర్చ..

**జూపల్లితో ఫోన్లో మాట్లాడుతున్న, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లాలో గద్వాల్ మరియు అల్లంపూర్ తాలూకాలో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,గులాబీ జెండా ఎగరవేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎలాగైనా గద్వాల్ ,అల్లంపూర్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి , ఆదేశలతో రంగంలోకి దిగిన మంత్రి జూపల్లి కృష్ణారావు, మంగళవారం రోజు ఉదయం మంత్రి జూపల్లి కృష్ణారావు తో ఫోన్లో మాట్లదుతున్న తదనంతరం హుటాహుటిన గద్వాల్ నుండి హైదరాబాద్ బయలుదేరిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రశేని నాయకులతో చర్చించి



ముహూర్తం ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్



**హుజురాబాద్, నేటిధాత్రి :**
హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో నేడు ఎల్లమ్మ తల్లి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా %మీూా% కౌశిక్ రెడ్డి పాల్గొని ఎల్లమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గౌడ కులస్తులు ఘన స్వాగతం పలికి ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో శివశక్తుల పూనకాలతో డప్పు సప్పుళ్ల మేల వాయిద్యాలతో ఆలయానికి చేరుకొని మొక్కుబడులు సమర్పించుకున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా

**జమ్మికుంట, నేటిధాత్రి :**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్ అలీ రహమతుల్లా అలై దర్గా సందల్ (గ్రంథ లేపనం) ఉత్సవం సోమవారం రాత్రి 11 గంటలకు మొళ్ళపల్లి గ్రామం పెద్ద బిజిగిరి షరీఫ్ గ్రామం నుండి భక్తిశ్రద్ధలతో, మేళతాళాలతో, అల్లాహ్ కీర్తనలతో ప్రారంభమై మంగళవారం తెల్లవారుజామున దర్గాకు చేరుకోగా దర్గాలోని సమాధులకు సందల్ అలరింపజేసి చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. అనంతరం భక్తులు క్యూ లైన్‌లో నిలబడి దర్గా దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి ,పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్ర



మంలో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్‌బీదర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షాహుస్సేన్ సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ ఆజమ్, జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన తనుగుల అంకుషావలి చెరువు కట్ట

➢పట్టించుకోని అధికారులు.. ➢ఆందోళనలో రైతన్నలు

**జమ్మికుంట, నేటిధాత్రి :**
మండలంలోని తనుగుల గ్రామ అంకుశావళి చెరువు కట్ట గత సంవత్సరం కోతకు గురైంది. కట్ట అక్కడక్కడ నెర్రెలు బారింది. గత వర్షాకాలంలో చెరువు పూర్తిగా నిండి కట్ట పైనుండి నీళ్లు రావడంతో కట్ట తెగి చెరువు ఆయకట్టుతో సంబంధం ఉన్న సుమారు 800 ఎకరాల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని, తనుగుల, గంద్రపల్లి, శంభునిపల్లి, పాపక్కపల్లి,గోపాలపూర్,వావిలాల గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. కానీ పరిస్థితి ఇలా ఉంటే సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం వర్షా కాలంలో చెరువులోకి నీరు చేరితే కట్ట తెగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధి త అధికారులకు రైతులు పలుమార్లు విన్నవించుకున్నా చెరువు కట్టకు మరమ్మతులు చేస్తామని చెప్పిన పనులు జరగడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం లో చెరువు లోకి నీరు చేరితే కట్ట తెగి పొలాలన్ని కోతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టకు మరమ్మతులు చేసి



కట్ట కోతకు గురికాకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు,ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ పునఃప్రారంభం

**జమ్మికుంట, నేటిధాత్రి :**
వరుసగా నాలుగు రోజుల సెలవుల అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ బుధవారం నుంచి పునఃప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ సరుకులను మార్కెట్కు తరలించే సమయంలో పత్తిలో తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకొని, నాణ్యమైన సరుకులు తీసుకువచ్చి మంచి ధరలు పొందాలని వ్యవసాయ మార్కెట్ అధికారులు సూచిస్తున్నారు.

## ములుగు జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన

**తడెస్క్, నేటిధాత్రి :**



ములుగు జిల్లాలో మంగళవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటించనున్నారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయానికి చేరుకొని అధికారులతో రానున్న వర్షాలు, వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం వరంగల్ జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు

## మా గోడు వినేది ఎవరు మా గోస తీర్చేది ఎవరు

**దళిత బంధు రెండో విడత బాధితులు**

**జమ్మికుంట, నేటిధాత్రి :**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ప్రారంభించారు.సుమారుగా 17862 మందిని లబ్ధిదారులుగా గుర్తించి మొదటి విడతగా 5 లక్షల రూపాయలు విడుదల చేసింది రెండో విడత విడుదల చేసే సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో రెండో విడత ఆగిపోయింది. ఎన్నికలు అయిపోయాక ఇస్తామని ఇరు పార్టీలు హామీ ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాక కూడా ఇవ్వడం లేదని ఎన్నో సార్లు అధికారులను కలిసిన ఎవరు స్పందించక పోవడంతో ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు చేశామని చేసిన కూడా ఫలితం లేకపోయిందని పార్లమెంట్ ఎన్నికల సమయంలో అన్ని పార్టీ తరఫున అభ్యర్థులను కలిసిన చేస్తామని చెప్పడం తప్ప ఎవరూ చేయలేదని మంగళవారం రోజున జమ్మికుంట నుంచి హుజురాబాద్




అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర చేపట్టమని లబ్ధిదారులు అన్నారు ఈ కార్యక్రమంలో కోలుగూరి సురేష్ మంద రాజేష్ కోలుగూరి నరేష్ రామంచ రాకేష్ అకినపల్లి ఆకాష్ మంద వేణు ఇనుగాలా బిక్షపతి కోడెపాక రక్షిత్ దసరాపు నాగరాజు రామంచ శ్రీకాంత్ గాజుల శ్రీనివాస్ సరిత జీడీ అరుణా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రత్యేక స్థానం, తగిన ప్రోత్సాహం



**కాంగ్రెస్ నేత శేరీ సతీష్ రెడ్డి**

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే యువతకు పార్టీ ప్రత్యేక స్థానం తగిన గుర్తింపు ఇస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో యువ తను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,మల్కా జిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కూకట్ పల్లి నియో జకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షుడు కండి శ్రావణ్ తో చర్చించి నియోజ కవర్గం స్థాయి డివిజన్ నూతన కమిటీని వేశారు. కూకట్పల్లి నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శులుగా జేరిపటి రాజు,ఎండీ రావుఫ్,యువజన కార్య దర్శిగా వినయ్ గౌడ్,యువజన సహాయ కార్యదర్శిగా హరి, ఫతేనగర్ డివిజన్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ లను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడు తూ పార్టీ కోసం కష్ట పడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీలో యువతకు మంచి అవకాశాలు కల్పిస్తుం దన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతను కాంగ్రెస్ పార్టీ ఆదరి స్తుందని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వంచింద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు యువతకు అండగా ఉంటుదని నియోజ కవర్గంలో ఇంకా ఎవరైతే ఉన్నారో వారికి కూడా రాబోయే రోజులో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ, మైఖేల్, ఫణీంద్ర, మహిళ నాయకురాలు రజిత,జోజమ్మ, కుమ్ము బాబు, లోగి రాజు, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన,సోనూ,రాజు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**20 మంది కౌన్సిలర్లు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



**హుజురాబాద్, నేటిధాత్రి :**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, తిప్పారపు సంపత్, సామల రాజిరెడ్డి, దేశిని కోటి, తుమ్మేటి సమిరెడ్డి, మమ్మద్ బాబాలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఆధారాలు లేని నిందలు వేస్తూ, పరుష పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ మంత్రి స్కామ్‌ను లైవ్‌లో ఆధారాలతో పట్టుకోవడంతో జీర్ణించుకోలేక ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మంత్రి నిష్పక్షపాతంగా పనిచేస్తే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫ్లైస్ క్యామ్ లో ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కొలిపాక నిర్మల %-% శ్రీనివాస్,యాదగిరి నాయక్, వనిత %-% కుమార్,కుమారస్వామి, తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, జీవిత నరేష్, స్వప్న భాస్కర్, కిషన్, రమేష్, రమాదేవి, మంజుల కృష్ణ, ఉజ్మా ఇమ్రాన్, సృజన పూర్ణచందర్, రాజకొమురమ్మ, తాళ్ళపెల్లి శ్రీనివాస్, లావణ్య నరసింహరెడ్డి, ఉమాదేవి రమేష్, ఉమా మహేశ్వర్ లు పాల్గొన్నారు.

## పద్మశాలి కులస్తులు ఐకమత్యంతో సంఘాన్ని బలపట్టించేద్దాం

➢ఈనెల 25 లోపు రాష్ట్ర కమిటీ ఎన్నికలు.
➢తెలంగాణ రాష్ట్ర పద్మశాల సంఘం అధ్యక్షులు వేముల బాలరాజ్ నేత.
➢జనగాం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత.

**స్టేషన్ ఘనపూర్ (జనగామ), నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి చేనేత కార్మికులకు సాధన కోసం సమిష్టిగా ఉద్యమించాలని.. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పద్మశాలి సంఘాన్ని మరింత బలపేతం చేస్తూ అవకాశం ఉన్నచోట పోటీ చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత, సీనియర్ జర్నలిస్టు జనగామ జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత కోరారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం సిల్పుర మండలం చిన్న పెండ్యాల గ్రామంలో నియోజ కవర్గ స్టేషన్ ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ. భవిష్యత్తు మనదే. రాజకీయాల కచ్చితంగా పోరాటం చేద్దాంహక్కులు సాధించుకుందాం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని వారు వివరించారు ఈ



నెల 25 లోపు రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని వారు వివరించారు ఆకలి,అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐదు లక్షలు ఎక్స్గ్రేసియా చెల్లించాలని ఆ కుటుంబంలో కొరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని నేపథ్యంలో ఉన్నటువంటి ఎన్నికల్లో అండగా ఉన్నారని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఇచ్చిన మాట కట్టుబడి నేతన్నలకు అండగా ఉండాలని వారు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తిగా పద్మశాలీలు ఉన్నారని రాజకీయ శక్తి ఎదగాలని వారు కోరారు తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల కమిటీ ఏర్పాటు చేసేందుకు కృషి చేశామని అదే నేపథ్యంలో జనగామ జిల్లాలు నూతన కమిటీని ఏర్పాటుకు విచ్చేసామని వారు తెలిపారు పద్మశాలి సమాజం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత ఇంచార్జి శ్యామల పరమేశ్వర్ నేత, చింతగింది బిక్షపతి నేత, పేరాల నాగభూషణ్ నేత, జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి కృషి చేస్తా



**జమ్మికుంట, నేటిధాత్రి :**
మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉర్సు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉర్సు సందర్భంగా బిజిగిరి షరీఫ్ నుంచి గ్రంథాలను, సాదర్ తీసుకువచ్చి హజ్రత్ సయ్యద్ ఇంకే షావలి బాబా సమాధికి సమర్పించడం ద్వారా బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఏవైతే హామీలు ప్రజలకు ఇచ్చానో వాటి సాధనకు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి నిరంతరం పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, పి ఏ సి ఎస్ చైర్మెన్ పొనగంటి సంపత్, దర్గా కమిటీ అధ్యక్షుడు మమ్మద్ ఇక్బాల్, కరీం, తాఫ్సిక్ హుస్సేన్, నహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
19-06-2024 బుధవారం



# రోడ్డు ఇలా... ప్రయాణం ఎలా..?

## రోడ్డు కొట్టుకుపోయిన స్పందించని అధికారులు

**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్ద కోడెపాక గ్రామం నుండి పరకాలకు వెళ్లే మార్గంలో భారీ వర్షాలకు గండిపడి కొట్టుకొని పోయి చాలాకాలం అవు తుంది. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అధిక వర్షాలుపడే అవకాశం ఉన్నం దున ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించాలంటే చాలా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. వాహన దారులు ఇబ్బంది కలగడంతో ఈరోడ్డు విషయానికి వస్తే గుంతల మయం వాహన దారులు ఈ రోడ్డు మార్గంలో పోవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సింది వస్తుంది. పెద్ద కోడేపాక గ్రామం నుండి పరకాలకు వెళ్లే రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు మాత్రమే దర్శన మిస్తాయి. దీనితో ప్రయాణికులు వానదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు గత వర్షాకాలంలో అధిక వర్షాలకు నువ్వులకుంట రోడ్డు గండిపడడం ఈ మార్గం గుండా వాహనదారులు జారిపడి చాలా ప్రమాదాలు జరిగాయని ప్రజలు తెలుపుతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రతి వానకాలం తిప్పలే..

వర్షాకాలంలో నవ్వులకుంట ఉప్పొంగితే రాకపోకలు నిలిచిపోతాయి. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతారు. దీని అవతల వైపున రైతుల వ్యవసాయ భూములు వాహనదారులు వాగు దాటడానికి ఇబ్బంది పడుతున్నారు దీనికి లో లెవెల్ వంతెనను పలుమార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది గత ఏడాది భారీ వర్షాలకు రోడ్డు మార్గం తెగిపోయి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### గ్రామస్తుల ఇబ్బందులను పరిష్కరించాలి..

నవ్వుల వాగు ఉప్పొంగగా నీరు మొత్తం ఒకేసారి రావడంతో రోడ్డు కోతబడి కొట్టుకుపోయింది వాహన దారులు ప్రమాదాలు జరిగాయి వర్షాకాలం ముందే లో లెవెల్ నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా అధికారుల దృష్టి సాధించి పనులు పూర్తయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది

### పట్టించుకోని అధికారులు..

నవ్వులకుంట గత రెండు సంవత్సరాల క్రితం అతి దారుణంగా రోడ్డు కొట్టుకు పోయింది మట్టి సహాయంతో మన్మత్తులు చేసిన ఇబ్బందులు కలుగుతున్నాయి ఈ గుంతల గుండా వాహనదారులు భయభ్రాంతులకు గురవు తున్నారు అంతేకాకుండా ఎక్కడ ప్రమాదం జరుగుతుం దోనని ఆందోళన చెందు తున్నారు.

### ప్రభుత్వమే గ్రామ ప్రజల్ని ఆదుకోవాలి

### శాశ్వత పరిష్కారము చేపట్టాలి

**కోగిల రాజు పెద్దకోడెపాక గ్రామం జిల్లా హనుమకొండ :**



పెద్దకోడెపాక గ్రామం నుండి పరకాలకు వివిధ గ్రామాల వారు నిరంతరంగా ప్రయాణికు లు ప్రయాణిస్తున్నారు కానీ నవ్వులకుంట దగ్గర రోడ్డు కొట్టుకపోయి న సంఘటన దురదృష్టకరం దీని గుండా ప్రయాణించాలంటే చాలా భయాందోళ నకు గురవుతున్న ప్రజలు గ్రామంలో పెద్దలు ఎవరు పట్టించుకోవడం లేదు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రభు త్వం అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు కొట్టుకపోయిన మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# స్ఫూర్తి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**నర్సంపేట, నేటిధాత్రి :**
ప్రభుత్వ పాఠశాలను బతికించుకోవాలనే లక్ష్యంతో తమ స్వంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేసి వారి సహాయాన్ని చాటుకున్నారు స్ఫూర్తి మహిళా సమాఖ్య సభ్యులు. దుగ్గొండి మండలం లోని మందపల్లి పాఠశాలలో విద్యార్థులకు స్థానిక స్ఫూర్తి మహిళా సమాఖ్య సౌజన్యంతో ఉచితంగా నోటు బుక్స్ పంపిణీ చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మేదరి పద్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయురాలు నిర్మల, అంగన్వాడీ టీచర్ గ్రేస్, మహిళా సంఘం వీఓఏ అంబరగొండ మధురాబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు తమ స్వంత ఖర్చులతో నోటు బుక్స్ సమకూర్చిన మహిళా సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని మహిళలంతా ప్రైవేటు స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా, తమ ఊరి పాఠశాలను బతికించుకోవాలని తద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, సత్ప్రయోజనాలను పొందాలన్నారు.

## భానుడికి ధీటుగా మండిపోతున్న

# టమాట, ఉల్లి ధరలు

### అల్లాడిపోతున్న సామాన్యులు





**జైపూర్, నేటిధాత్రి:**
ఒకవైపు వేసవి తాపం మరోవైపు నిత్యవసరాల కోపం సామాన్య ప్రజలను విలవిలలాడేలా చేస్తున్నాయి. తాజాగా కూరగాయల విషయానికొస్తే హైదరాబాద్లోని మార్కెట్లలో నాణ్యమైన మొదటి రకం టమాటా ధర రూ. రూ.80-90 వరకు పలుకుతోంది. రెండో రకం టమాటాను రూ.60-70కి అమ్ముతున్నారు. అటు హోల్సేల్ మార్కెట్లలో రూ.120కి మూడు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. మరోవైపు ఉల్లిపాయల ధర కూడా భారీగా పెరిగింది. కేజీ ఉల్లి రేట్ రూ.50-60 పలుకుతోంది. టమాటా, ఉల్లి రేట్లతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. దేశంలో ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొద్దిరోజులు పెరుగుతున్న ఉల్లి ధరలు కొనే ముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఉల్లి సరఫరా తక్కువగా ఉండటమేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఉల్లిని ఉత్పత్తి చేసే అగ్రగామి రాష్ట్రమైన మహారాష్ట్రలో కరువు వంటి పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో లోటు ఉందని చెబుతున్నారు. దీంతో దేశంలో గత రెండు వారాలలో ఉల్లి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఉల్లిని నిల్వ చేసి ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని, అలా ధరలు పెరిగిన తర్వాత అమ్ముకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. హైదరాబాద్లో ఉల్లిపాయల ధరల విషయానికి వస్తే రిటైల్ ధర సుమారు 25 శాతం, హోల్సేల్ ధర 15 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఉల్లి రిటైల్ ధరలు కిలో రూ. 20 ఉండగా హోల్సేల్ ధర క్వింటాల్కు రూ.1,581.97గా ఉంది. ప్రస్తుతం రిటైల్ ధరలు కిలోకు రూ. 40 నుంచి రూ. 50 మధ్య ఉంది. ఒక నెల క్రితం ఉల్లి కిలో ధర రూ.20 నుంచి రూ.30 వరకు ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. అయితే జూన్ 17న బక్రీద్ నేపథ్యంలో ఉల్లిపాయలకు దేశీయంగా భారీ డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు సెప్టెంబరు, అక్టోబరు వరకు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడంతో ఉల్లి కిలో రూ.50 నుంచి రూ.80 దాటవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, దేశంలోని ఉల్లిలో 42 శాతానికి పైగా ఉత్పత్తి చేసే మహారాష్ట్ర తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం తగ్గుదలని చవిచూసింది. మహారాష్ట్రలోని 27 జిల్లాలలో 20 నుంచి 45 శాతం వరకు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొన్నాయని గణంకాలు సూచిస్తున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

### హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు పవన్ కళ్యాణ్



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ లోని జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులు సరైన మౌలిక సదుపా లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వానికి విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు అలాగే హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాలకి రెగ్యులర్ ఎంఈఒ లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ సందీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా అభివృద్ధికి కలెక్టర్ సంతోష్ కృషి



**డెస్క్, నేటిధాత్రి :**
బదిలీపై వెళ్లిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ను సోమవారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జ్ఞాపిక ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కలెక్టర్ సంతోష్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్, ఎంపీవోల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులతో అనర్థాలు

- 20న నులిపురుగుల నివారణ దినం
- అంగన్వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్ల అవగాహన సదస్సులో డాక్టర్ పోరండ్ల నాగరాణి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రులు తమ కర్తవ్యంగా భావించాలని, భవిష్యత్తులో పిల్లలు ఆరోగ్యవంతంగా తయారైతే వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని, పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడునందించడం ఆరోగ్య సమాజ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నులి పురుగుల (నట్టల) నిర్మూలన దినోత్సవాన్ని (ఎన్ డీ డీ నేషనల్ డివార్మింగ్ డే) నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగానే ఈనెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెంజడోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఆరోజు ఏదేని కారణం చేత అల్బెండజోల్ మాత్రలు వేసుకోలేని పిల్లల కోసం ఈనెల 27న మాపప్ డే రోజున కచ్చితంగా ఆల్బెంజడోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ ఫోరండ్ల నాగరాణి సూచించారు. ఈనెల 20న అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడి సెంటర్లు, ప్రైవేట్ స్కూల్లలో మరియు ఇతర సంస్థల్లో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయాలని, అలాగే నులిపురుగులు తయారవడం వల్ల పిల్లల ఎదుగుదల లోపిస్తుందని, పిల్లలలో రక్తహీనత, ఏకాగ్రత లోపించడం, వికారం, విరోచనాలు, ఆకలి లేకపోవడం, కడుపులో నొప్పిరావడం లాంటివి ఏర్పడతాయని తెలిపారు. పిల్లలకు పరిసరాల పరిశుభ్రత, మల, మూత్ర విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ నెల 20న నిర్వహించబోయే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యాధికారులు డాక్టర్ సంధ్య, సరళ, యాస్మిని, వాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, అన్ని సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వానమ్మా....రావమ్మా

- ఆకాశం వైపు రైతన్నలు ఎదురుచూపు
- పుడమితల్లికి దాహాన్ని తీర్చేందుకు రావమ్మా

**శాయంపేట, నేటిధాత్రి:**
వానమ్మా......రావమ్మా అంటూ తొలకరి వర్షాల కోసం మండల రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వర్షాలు మురిపిస్తాయి అనుకుంటే అసలు జాడనే లేకపోవడంతో దిగాలు చెందుతున్నారు మృగశిర కార్తె పూర్తి కావడంతో రైతులు పత్తి విత్తనాలు వేశారు అక్కడక్కడ చిన్నపాటి చినుకులు పడతాయని తప్ప పెద్ద వర్షాలు జాడాలేదు అయినా నీటి వసతులు ఉన్న రైతులు విత్తనాలు వేసేశారు దీంతో మిగతా రైతులు ఆగమాగం అవుతూ వారు కూడా విత్తనాలు వేస్తున్నారు ఇప్పటికీ 70 నుంచి 80 శాతం మంది పత్తి విత్తనాలు పెట్టారు ఇక వరుణుడు కటాక్షం కోసం ఎదురుచూస్తున్నాడు ఈ రెండు మూడు రోజుల్లో వర్షాలు కురవని పక్షంలో పెట్టుబడులు నష్టం వాటిల్లె అవకాశముంది

### అప్పటికి..,.. ఇప్పటికీ..

గతేడాది తొలకరి వర్షాలు రైతులు మురిపించాయి పోయి నేడు ఇదే సమయంలో 90% మంది రైతులు పత్తి విత్తనాలు నాటారు సాధారణంగా జిల్లాలో రైతులు పత్తి విత్తన పంటను అధికంగా పండిస్తున్నారు అందులో పత్తి పంటను అధికంగా సాగు చేస్తున్నారు ఏడాది వర్షాలు రాక ఆలస్యం కావడంతో రైతులు పత్తి విత్తనాలు నాటడంలో నాటకీయ పరిస్థితి కనిపిస్తుంది నీటి సౌకర్యం ఉన్న కొంతమంది బడా రైతులు పత్తి విత్తనాలు వేశారు మిగతా రైతులు కూడా వారిని చూసి చిన్న సన్నకారు రైతులు కూడా విత్తనాలు వేశారు



ఈ రెండు మూడు రోజుల్లో వర్షాలు పడితేనే ఆ విత్తనం మొలకెత్తి అవకాశం ఉంది లేదంటే భూమిలోనే విత్తు నాశనమై పరిస్థితి ఉంది తొలకరి ఆశాజనకంగా లేకపోవడంతో రైతన్నలు కొట్టుమిట్టాడు తున్నారు. ధైర్యం చేసి తెచ్చిన విత్తనాలను నాటితే వర్షాలు లేక విత్తనాలకు నీరు ఉందని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మళ్ళీ విత్తనాలు నాటాల్సి వస్తుంది.

### సాధారణ వర్షపాతం..

గత ఏడాది పోలిస్తే ఈసారి సాధారణ వర్షపాతంగా కనిపిస్తుంది మండలంలో అడపాదడప చినుకులు పడుతూ రైతన్నలకు ఆశ కల్పించి విత్తనాలు వేసేశారు సాధారణ వర్షపాతం 50 శాతం తక్కువ వర్షపాతం ఉంది. మండలంలో మొత్తం రైతన్నలు వర్ష ప్రభావం లేక భూమి తల్లడిల్లుతుంది.

# నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి



**డెస్క్, నేటిధాత్రి :**
నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకతవకలపై ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి అండగా డాక్టర్ తిక్క వినోద్ కుమార్



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలోని రాజీపేట కాలనీకి చెందిన బొచ్చు సంపత్ మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని ప్రముఖ స్వేరో డాక్టర్ తిక్క వినోద్ స్వేరో వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ను (స్థానిక స్వేరో జిల్లా నాయకులు బొచ్చురాజు స్వేరో కోరిక మేరకు) అందజేయడం జరిగింది. సంపత్ చిన్న కుమారుడు డాక్టర్ కావాలనే కోరిక (ఈ సంవత్సరం నీట్ లో 344 మార్కులు రావడంతో)తో మళ్లీ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవడానికి కావలసిన ఫీజు వివరాలను తెలుసుకొని, తెలిసిన దాతలు స్పందించాలని డాక్టర్ తిక్క వినోద్ మరియు బొచ్చు రాజు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్స్ స్వేరో పోతుగంటే అర్జున్ స్వేరో మరియు బొచ్చు రాజు స్వేరో తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ తిక్క వినోద్ స్వేరోకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## పర్యావరణ పరిరక్షణతోనే

# జీవకోటి మనుగడ



**నెక్కొండ, నేటిధాత్రి:**
వాతావరణ సమతుల్యతను కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే జీవకోటి మనుగడ సాధ్యమని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవడం ముఖ్యమన్నారు. నర్సరీలలో అందిస్తున్న పువ్వులు ,పండ్ల మొక్కలను ,నీడనిచ్చే మొక్కలను విరివిగా నాటి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ గీత, యాకయ్య, భూలక్ష్మి, శ్యాంసుందర్, గోపాల్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-8




# మీ కంటే "రాబందుల నయం"!

చదలవాడ శ్రీనివాస్‌రావు




## సాయం చేసిన చదలవాడనూ ఇరికించారు.

## రుణమిచ్చిన బ్యాంకునే ముంచేశారు.

- దొంగలు తప్పించుకు తిరుగుతున్నారు!
- నిజాయితీ పరులైతే ఎందుకు దాక్కుంటున్నారు.
- తప్పు చేయకపోతే నిరూపించుకోవచ్చు.
- కార్మికుల కష్టం దోచుకోకపోతే దర్జాగా చెప్పేయొచ్చు.
- లెక్కలు తారుమారు చేసి, కోట్లకు కోట్లు తిన్నారు.
- అసలైన కార్మికులకు అన్యాయం చేశారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- నిబంధనలు అతిక్రమించి ప్లాట్లు అమ్ముకున్నారు.
- కార్మికులను ఉద్దరిస్తున్నట్లు ఫోజులు కొట్టారు.
- ఆఖరుకు కార్మికుల కొంపలు ముంచారు.
- దర్జా వెలగబెట్టుకునేందు కార్మికుల కష్టమే దొరికిందా!
- కార్మికుల చెమట మీదనే బతకాలనిపించిందా!
- తప్పించుకొని తిరగడం గొప్ప కాదు.
- చేసిన తప్పుకు ఎన్నటికైనా శిక్ష తప్పదు.
- నీతులు చెప్పినట్లే గోతులు తీసిన వాళ్లు పెద్ద మనుషులు కాలేరు.
- మేం గొప్ప వాళ్లని చెప్పుకునే అర్హత అసలే లేదు.
- కార్మికుల సొమ్ము ఎప్పుడో దిగమింగారు.
- ఇంకా ఎంగిలి మెతుకుల ఆకలి తీరలేదా! మీ దన దాహం తీరదా!!

**హైదరాబాద్,నేటిధాత్రి:** సినీ మోజులో, రంగుల ప్రపంచం కలల్లో తేలిపోవాలని, వెండి తెరమీద వెలిగిపోవాలని నిత్యం ఎంతో మంది హైదరాబాద్ చేరుకుంటారు. సినిమా అనేది ఓ మాయ అని తెలియదు. సినీ వినీలాకాశంలో అరమకరికలు తెలియని అమాయకులు ఎంతో మంది నిత్యం మోసపోతుంటారు. అసలు సినీ గతిని అర్థం చేసుకోకుండా, ఆ ప్రపంచం ఒక మాయాలోకమని తెలియక వస్తుంటారు. తమకు వున్న కళానైపుణ్యాలను ప్రదర్శించాలని కోటి కలలు కంటుంటారు. ఒకప్పుడు మద్రాసు చేరేవారు. ఇప్పుడు హైదరాబాద్ వస్తుంటారు. అభంశుభం తెలియని వాళ్లంతా సినీ తరమంతా మచ్చలేని వాళ్లని, కల్మషం లేని వాళ్లని అనుకుంటారు. సినిమాలో చూపించేదంతా నిజమనుకుంటారు. సినీ కథల్లో కనిపించే ఆదర్శం వారి జీవితాల్లో వుంటుదనుకుంటారు. అలా కళలను నమ్ముకొని, వెండి తెరను ఏలుతున్న కళాకారులను నమ్ముకొని వచ్చి జీవితాలు ఆగం చేసుకుంటారు. అలాంటి వారిని ఆదరించినట్లు నమ్మించి మోసం చేసేవాళ్ల కోకొల్లలు వుంటారు. వాళ్లంతా పైకి ఎంతో పెద్ద మనుషులుగా కనిపిస్తారు. కాని వాళ్లే కార్మికుల కష్టం దోచుకుంటారు. వారి రక్తాన్ని జగలుగా మారి పీల్చికుంటారు. సినిమా రంగంలో సినిమాకు అవసరమైన అన్ని రంగాలలో ఎంతో మంది కార్మికులు వుంటారు. ఒక్కసారైనా తెరమీద కనిపించాలనునేవారు కొందరు. జీవితంలో ఒక్క సినిమాకైనా పనిచేయాలనుకునేవారు కొందరు. సినిమా అన్న లోకంలో ఏపనిచేసినా ఫరవాలేదు అనుకునేవారు కొందరు. ఇలా ఇరవై నాలుగు క్రాఫ్టుల్లో నిత్యం వేలాది మంది పనిచేస్తుంటారు. అందులో చాల మంది వెట్టిచాకిరి చేస్తుంటారు. ఒక్క ఛాన్స్ అనుకుంటూ జీవితమంతా ఛాన్సులు లేకుండా పోయేవాళ్లు చాలా మంది వుంటారు. అలా సినిమాను నమ్ముకొని జీవితమంతా ఎదురుచూసేవారిలో కొందరు అప్పుడప్పుడూ అక్కడ దొరికే పనిని కూడా దైవంగా భావించి పని చేసేవాళ్లుంటారు. వారిని కూడా అటు సినీ వర్గాలు ముంచేస్తూనే వుంటాయి. శ్రమను దోచుకుంటూనే వుంటాయి. మరో పక్క వారు చేసిన కష్టాన్ని దోచు కునేవారు కూడా కాచుకొని కూర్చుంటారు. ఆఖరుకు నిలువు దోపిడీ చేసేవారు కూడా వుంటారు. అలాంటి దోపిడీకి చేసిన వాళ్లు అక్కడే వెలిగిపోతుంటారు. దోపిడీకి గురైన వారు కొడిగట్టిన దీపంలా అక్కడే మిణుగురు పురుగుల్లా తిరుగుతుంటారు. అలాంటి వారిని మోసం చేసిన రాబంధులు అక్కడే తిరుగుతుంటారు. అలా దోపిడీ గురై జీవిత కాలం సొంత ఇంటి కోసం చకోర పక్షుల్లా ఎదురుచూసే వారు చూ స్తూనే వున్నారు. ఆశతోనే బతుకుతున్నారు. వాళ్ల ముందే అసలు సినిమాకు సంబంధం లేని వాళ్లెంతో మంది చిత్రపురిలో నివాసముం టున్నారు. ఇదెలా సాధ్యం? అని సామాన్యులకు అర్థంకాని మాయా ప్రపంచం అక్కడే వుంది. మహానగరంలో మాయగాళ్లు అక్కడే వున్నారు. పెద్ద మనుషులుగా ఇప్పటికీ చెలామణి అవుతూనేవున్నారు. సుద్దపూ సులుగా తమను తాము సెల్ఫ్ డబ్బాలు కొట్టుకుంటారు. కార్మికుల చెమటను జుర్రేస్తుంటారు. చిత్రపురిలో చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తూ దశాబ్దాల తరబడి దోచుకుతిం టున్నారు. సొసైటీ పేరుతో కార్మికుల సొమ్మంతా దిగమింగేస్తున్నారు. పట్టించున్నవారు లేరు. పాలకులకు పట్టదు. అడిగిన వారికి మాటకు విలువండదు. ఎవరూ తోడు రారు. ఆదిరించేవారు కరువు. సినీ పెద్దల దాకా చేరదు. పెద్దల ముసుగేసుకున్నవారే దోచుకుంటుంటే పట్టించుకునేందుకు ఎవరికీ ధైర్యం చాలదు. ఇలాంటి పరిస్థితుల్లో సగటు కార్మికుని వేధన అరణ్య రోధన కాకుండా ఎలా వుంటుంది.

### మాద్రాసు నుంచి సినీ పరిశ్రమ హైదరాబాద్ వచ్చినప్పుడు హీరోలు, నటులు, పెద్ద పెద్ద టెక్నీషియన్లకు ఎలాంటి ఇబ్బంది లేదు.

వారికి సంపాదన ఎక్కువే. అన్ని రకాల సౌకర్యాలు వుండేవే. ఎటొచ్చి సగటు కార్మికుడు అనేక ఇబ్బందులు పడుతుంటాడు. ఇది చూసి చలించిన ఒకప్పటి నటుడు ప్రభాకర్‌రెడ్డి కార్మికులకు గూడు కల్పిస్తే సినీరంగం హైదరాబాద్‌లో స్థిరపడుతుందని ఆలోచించాడు. చొరవ తీసుకొని అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించాడు. ప్రభుత్వం ముందుకొచ్చి 63 ఎకరాలు కేటాయించింది. దాంతో సినీ వర్కర్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేశారు. సహజంగా సొసైటీలో 4800 వరకు సభ్యులుండాలన్నది నిబంధన. ఇలా చిత్రపురికి శ్రీకారం జరిగింది. అయితే అప్పటి ప్రభుత్వం కేటాయించిన స్థలం మీద కొందరు పర్యావరణ ప్రేమికులు కోర్టును ఆశ్రయించారు. ఆ కేసు దాదాపు పదేళ్లపాటు సాగింది. ఆ తర్వాత కార్మికుల పక్షాన తీర్పు వచ్చింది. కాని కార్మికుల జీవితాలు పెనం మీద నుంచి పొయ్యిలో పడింది. పదేళ్లపాటు కొట్లాడిన కార్మికులకు వరం కావాల్సిన చిత్రపురి, కొంత మంది గద్దలకు ఏటిఎంగా మారిపోయింది. ఇక అప్పటి ఆవు నుంచి పాలుపితికినట్లు సొమ్ముచేసుకుంటూనే వున్నారు. ఒట్టిపోయిన ఆవును మార్చినట్లు మార్చేశారు. ఇప్పుడు అక్కడ కార్మికుడికి స్థానం లేదు. ఇప్పుడు కొనుక్కొవాలంటే కార్మికుడికి స్థోమత సరిపోదు. ఆ స్థలాల కోసం కొట్లాడిన వారికి ఆక్కడ జాగ లేదు. ఇలా మార్చిందెవరు? ఇంత దుర్మార్గం చేసిందెవరు? చిత్రపురిని ఆదాయం మార్గం చేసుకున్నదెవరు? అన్న ప్రశ్నలకు అందరికీ సమాధనం తెలుసు. కాని ఎవరూ మాట్లాడలేదు. కాని ప్రభుత్వం స్పందించింది. న్యాయ వ్యవస్థ కరుణించింది. దాంతో చట్టం ముందుకొచ్చింది. ఓ ఇరవై ఒక్క మంది మీద కేసులు నమోదు చేసింది. ఇంతకాలం కార్మికుల కష్టం రాబంధుల్లా దోచుకుతిన్న వారి పేర్లు బైటకు వచ్చాయి. వారిలో సొసైటీ చైర్మన్‌ను అరెస్టు చేశారు. కాని మిగతా వాళ్లు మాత్రం అరెస్టు కావడం లేదు. కారణం పోలీసులు చెప్పే సమాధానం వాళ్ల ఆచూకీ తెలియడం లేదు? ఇదెక్కడి విడ్డూరం. వాళ్లంతా ప్రజల్లోనే వున్నారు. పలుకుబడిని ఉపయోగించి తప్పించుకుతిరుగుతున్నారు. వాళ్లను అరెస్టు చేసే శక్తి పోలీసులకు లేకుండాపోయిందా? ఒక్కరిని అరెస్టు చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? గత రెండు దశాబ్దాలుగా చిత్రపురి సొసైటీ పేరుతో దజ్జాగా దోచుకుతింటూ, విలాసవంతమైన జీవితాలు గడుతున్న వాళ్లు పెద్దమనుషులుగా కనిపిస్తున్నారా? వాళ్లు చేసిన అరచాలు అన్నీ ఇన్నీ కావు. ఆ సొసైటీ సభ్యులు కార్మికులనే కాదు, ప్రభుత్వాన్ని మోసం చేశారు. బ్యాంకులను మోసం చేశారు. చివరికి సాయం చేయడానికి ముందుకొచ్చిన నిర్మాత, మాజీ ఎమ్మెల్యే చదలవాడ శ్రీనివాస్‌రావును కూడా మోసం చేశారు.

### సాయం చేయబోయి ఇరుక్కున్న చదలవాడ:

కార్మికుల ఇంటి కల నెరవేర్చాలన్న సదుద్దేశ్యంతో సొసైటీ గద్దల మాటలు నమ్మి చదలవాడ శ్రీనివాస్‌రావు నిండా మునిగిపోయారు. కార్మికులకు ఇండ్లు కోసమంటూ ఆయన వద్ద కోట్లాది రూపాయలు అప్పులు చేశారు. కాని ఇలాంటి భూముల తనకాతో అప్పు ఇవ్వకూడదన్న సంగతి శ్రీనివాస్‌రావు తెలిసి ఇచ్చారా? తెలియక ఇచ్చారా? అన్నది తెలియదు. కాని కార్మికులకు సాయంచేయబోయిన ఆయనను కూడా ఇరికించారు. నాన్‌బెయిలబుల్ కేసులు నమోదైన చిత్ర పురి సొసైటీ సభ్యులు తప్పించుకు తిరుగు తున్నారు. ఎంత కాలం తప్పించుకుంటారు? కార్మికుల శాపాలు వృధాపోవు. ఖర్మ ఫాలోస్ అని చెప్పే సినిమా డైలాగ్ నిజం కాకపోదు.

### కార్మికులకు ఇల్లు కట్టుకునే స్థోమత లేని సమయంలో ఎస్‌బిఐ కార్మికుల ఇళ్ల కోసం రూ.100 కోట్ల రుణం మంజూరు చేసింది..

అందులో మొదటి ధఫా రూ.50 కోట్లు ఇచ్చింది. కాని చిత్రపురి సొసైటీ ఆ సొమ్మును విలాసాలకు వాడుకున్నది. దాంతో బ్యాంకు ఇవ్వాల్సిన మిగతా రుణం ఆపేసింది. ఇక కార్మికుల నుంచి లక్షలు వసూలు చేశారు. ఏ నిర్మాణాలకైనా ముందు పది శాతం అడ్వాన్సులు చెల్లిస్తారు. కాని కార్మికుల నుంచి సొసైటీ 25శాతం వసూలు చేసింది. ఇలా కార్మికులను అన్ని రకాలుగా సొసైటీ వంచించింది. అయినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే వుంది. అసలు కోఆపరేటివ్ సొసైటీ ప్రకారం సుమారు నాలుగువేల మందికి పైగా సభ్యత్వాలు కల్పించాలి. కాని చిత్రపురి సొసైటీ 9వేలకు పైగా సభ్యులను చేర్చుకున్నది. అలా కూడా సొమ్ము కూడేసుకున్నది. అసలైన కార్మికులను మొండి చేయి చూపించింది. అసలు సినీ రంగంతో సంబందంలేని వాళ్లకు ప్లాట్లు కేటాంపులు చేసింది. అసలైన కార్మికులకు చుక్కలు చూపించింది.

# విభజనతో అభివృద్ధి వెనక్కి..అప్పులు ముందుకు !

**నేటిధాత్రి డెస్క్:**
ఆనకొండలు రాజ్యమేలితే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనడానికి తెలుగు రాష్ట్రాలను పాలించిన కెసిఆర్, జగన్ అక్రమాలే నిదర్శనం. విభజన వల్ల ప్రజలకు మేలు జరగకపోగా అప్పులను మాత్రం నెత్తిన పెట్టారు. తమ విలాసాల కోసం భవంతులను నిర్మించుకుని, లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. విభజన జరిగిన పదేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓ రెండు కుటుంబాలు రాచరికం అనుభవించ చాయి. తమ హంగూ ఆర్భాటానికి వేలకోట్లు దుర్వినియోగం చేశాయి. వారికి అధికారంతో పాటు, సకల సుఖాలు దక్కాయి. వెరసి ఓ పదిహేనేండ్లు లక్షల కోట్లు దుర్వినియోగం కావడమే గాకుండా మోయలేని అప్పులు సమకూరాయి. కానీ ప్రజల జీవితాల్లో సూదిమొనంత కూడా మార్పు రాలేదు. విభజనకు ముందు తరవాత అన్న అధ్యయనం జరగాల్సి ఉంది. తెలంగాణలో కెసిఆర్ నిర్వాకం వల్ల కాళేశ్వరం,సచివాలయం, ప్రగతి భవన్‌ల నిర్మాణాలతో వేలకోట్లు దుర్వినియోగం చేశారు. ఆయనతో పాటు, వారి అనుయాయుల పొలాలకు నీళ్ల కోసం కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఎందరో రైతులను, గ్రామస్థులను తన అవసరాల కోసం రోడ్డున పడేశారు. తన సుఖాల కోసం ప్రగతిభవన్ నిర్మించుకున్నారు. తనకోసం సచివాలయం నిర్మించుకున్నారు. ఎంతో పచ్చదనంతో కొత్తకొత్త భవనాలతో ఉన్న సచివాలయాన్ని నేలమట్టం చేసి, రాచరిక పోకడలను చాటుకున్నారు. మనం కోరుకున్న తెలంగాణ ఇదేనా అన్న చర్చ చేయాలి. ఇలాంటి రాచరిక పోకడలు ఉన్న వారి కారణంగా దేశ సంపద ఎలా దుర్వినియోగం అవుతుందో తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పాలనను ఉదాహరణగా చూడాలి. కొత్తగా ఉద్యోగాలు రాలేదు. కొత్తగా ఉపాధి రాలేదు. కొత్తగా నీళ్లు రాలేదు. పథకాలన్నీ పందేరం చేసేందుకు ఉపయోగించిన ఘనుడు మన కెసిఆర్. అన్నను మించిన తమ్ముడిలా జగన్ కూడా లక్షల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. రాజధాని లేదు. పోలవరం పూర్తి చేయలేదు. రోడ్లు వేయలేదు. కానీ విలాసవంతమైన భవనాలు నిర్మించు కున్నారు. తనో అపర నిజాంలా వ్యవహరించి ప్యాలెస్‌లు కట్టుకున్నారు. తాజాగా బయటపడ్డ విశాఖలోని రుషికొండ ప్యాలెస్ వెనుక మరెన్నో విషయాలు దాగున్నాయి. తన పాలనా కాలంలో రుషికొండను తొలిచేశారు. అటువైపు ఎవరూ వెళ్లకుండా కట్టుబాట్లు పెట్టి, ప్యాలెస్ నిర్మించుకున్నారు. మళ్లీ నేనే సిఎం..విశాఖలోనే ప్రమాణం అని ప్రచారం చేసుకున్న జగన్ ఇంతగా అధికార, దుర్వినియోగం, నిధుల దుర్వినియోగం చేసిన తీరు ఆశ్చర్యం కలిగించక మానదు. ఇలాంటి కట్టడాలు ఇంకా ఉన్నాయా..అన్న అనుమానాలు వస్తున్నాయి. రుషికొండ ప్యాలెస్‌కు ఎంత ఖర్చు చేశారు.. దేనికి ఖర్చు చేశారు అనే విషయాలకు సంబంధించి లెక్కలు బయటకు రావాల్సి ఉంది. దీనిపై సిఎం చంద్రబాబు ఇప్పటికే నివేదిక కోరారు. పూర్తి వివరాలు వచ్చిన తరువాత ప్రజల ముందు బహిర్గతం అవుతాయి. రాష్ట్రాన్ని తన ఇష్టం వచ్చినట్లుగా జగన్ పాలించచారు. గంజాయి, అక్రమ మద్యం పెరిగింది. వీటివల్ల నష్టపోయిన కుటుంబాల గోడును ఏనాడూ పట్టించుకోలేదు. తెలుగు రాష్ట్రాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం పెరిగింది. రుషికొండపై రాజమహల్ తరహాలో భవనాలను అత్యంత ఖరీదుగా ప్రత్యేకంగా నిర్మించిన తీరుత ఇప్పుడు ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేస్తోంది. ఏడు భవనాల్లో మూడు ప్రత్యేకంగా జగన్ కుటుంబం కోసమే తీర్చిదిద్దారని చెప్పుకుంటున్నారు. అక్కడ ఈ మూడింటికి మాత్రమే సముద్ర తీరంచూసేలా వ్యూ ఉంది. మిగిలిన వాటికి ఎదురుగా బీచ్‌రోడ్డు, గీతం కాలేజీ కనిపిస్తాయి. జగన్ కుటుంబం కోసం నిర్మించిన భవనాల్లో బాల్కనీలోకి వచ్చినా, బాత్‌రూమ్‌లో నుంచైనా కిటికీల నుంచి సముద్రం కనిపించేలా డిజైన్ చేసుకున్నారు. అలాగే మసాజ్ కోసం ప్రత్యేకంగా ఒక గది ఏర్పాటు చేసుకున్నారు. దానికి 'స్పా రూమ్' అని పేరు పెట్టుకున్నారు. ఇవన్నీ గ్రౌండ్ ప్లస్ వన్ నిర్మాణాలుగా గుర్తించారు. విజయనగర-1 భవనం జగన్, భారతీల కోసం నిర్మించారు. అందులో నాలుగు పడక గదులు ఉన్నాయి. మిగిలిన రెండు భవనాలు చెరో కుమార్తె కోసం ఉద్దేశించినవని చెప్పుకుంటున్నారు. వాటిలో కూడా నాలుగేసి పడక గదులు, విశాలమైన సమావేశ మందిరాలు ఉన్నాయి. ఈ మూడు భవనాలను, మిగిలిన నాలుగింటికి దూరంగా సముద్రానికి అభిముఖంగా నిర్మించారు. వీటికి ప్రత్యేకంగా పెద్దగేటు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు తప్ప ఇంకెవరికీ అటువైపు ప్రవేశం లేకుండా చేశారు. పిడుగులు పడినా చెక్కు చెదరకుండా ఏర్పాట్లు ఉన్నాయి. వీటిలో బాత్‌రూమ్ టబ్ ఒక్కొక్కటి రూ.26 లక్షలని చెబుతున్నారు. ఇంటర్నేషనల్ బ్రాండ్ టోటో కంపెనీకి చెందిన బాత్‌రూమ్ ఫిటింగ్స్ వినియోగించారు. ఇలాంటివన్నీ పర్యాటకుల కోసమేనా?...అని వైసీపీ నేతలను ప్రశ్నిస్తే... సమాధానం చెప్పకుండా అవి ప్రభుత్వ భవనాలే కదా? అంటున్నారు తప్పితే..అంత ఖర్చు ఎందుకు చేశారో చెప్పడం లేదు. విశాఖలో రుషికొండ రాజభవనాన్ని జగన్ ప్రభుత్వ ఆడంబారాలకు నిదర్శనంగా చూడాలి. ఖర్చును వృథా చేసి అడంబరంగా కట్టుకున్న తీరు రాజరకి పోకడలను గుర్తు చేస్తోంది. తాజాగా. రుషికొండ భవనం ఫొటోలు, వీడియోలు



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తీరు చూసి ప్రపంచం ముక్కున వేలేసుకుంది. రుషికొండ భవన నిర్మాణంపై ముందునుంచీ దాగుడుమూతలు సాగాయి. మొదట టూరిజం ప్రాజెక్ట్ అన్నారు. తర్వాత ఫైవ్ స్టార్ హోటల్ అన్నారు. ఆ పైన సీఎం క్యాంప్ ఆఫీస్ అన్నారు. ప్రభుత్వ నిర్మాణమైనా, ప్రైవేట్ నిర్మాణమైనా పఎ÷–లాన్ వివరాలను ఆ కట్టడం దగ్గర ప్రదర్శిస్తారు. సెక్యూరిటీ కారణాల వల్ల అలా చేయ లేదని ఇప్పుడు సమర్థించు కోవడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ బస చేయడానికి ఐ.ఎన్.ఎస్. డేగ, నేవల్ గెస్ట్ హౌస్ వంటి నిర్దిష్ట విడిది ప్రాంతాలు ఉన్నాయి.వి.వి.ఐ.పి.లు ఉండే భవనాలు కావడం వల్ల రుషికొండ మీద ఏం కడుతున్నామో చెప్పలేక పోయామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనడం హాస్యాస్పదం. సరైన అనుమతులు లేవని ప్రభుత్వమే నిర్మించిన ప్రజా వేదికను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. మరి గ్రీన్ ట్రిబ్యునల్ మొదలు అనేక అభ్యంత రాలున్న రుషికొండ భవనాన్ని ఏం చెయ్యాలన్నా సవాలక్ష ప్రశ్నలు వస్తున్నాయి. నిజంగా ఇదంతా విభజన పాపం వల్ల,నేతలపై కట్టుబాట్లు లేకపోవడం వల్ల జరిగిన దుర్వినియోగంగా చూడాలి. వెరసి ఎపి రెండు రాష్ట్రాలుగా విడిపోయి, నేతల అవినీతి కారణంగా అప్పులకుప్పగా మారింది. దీనిపై నిజంగానే ప్రత్యేకంగా కమిషన్ వేసి విచారణ చేసి, అవినీతికి పాల్పడి, అప్పులు చేసిన నేతలను బోను ఎక్కించాలి. ఇకముందు ఇలాంటి అకృత్యాలకు పాల్పడకుండా చట్టబద్ధ చర్యలకు పూనుకోవాలి.

# యాదాద్రిలో తిరిగి గిరిప్రదక్షిణ

## ఆలోచనచేస్తున్న ఆలయ అధికారులు



**యాదగిరిగుట్ట,నేటిధాత్రి:**
యాదగిరి గుట్టలో గిరి ప్రదక్షిణకు ఉన్న డిమాండ్‌తో మళ్లీ దానిని ప్రవేశ పెట్టే ఆలోచనలో ఆలయ అధికారులు ఉన్నారు. ఈ దివ్యక్షేత్రాన్ని దేశంలోని ఇతర దివ్యక్షేత్రాల్లోని మరే ఆలయానికీ తీసిపోని రీతిలో వివిధ శిల్పకళా శైలుల వైభవం ఒకచోట భక్తులకు కనువిందు చేసేలా అత్యంత అపురూపంగా పునర్నిర్మించారు. ఆలయ ఆలయ పునర్ నిర్మాణంతో గిరి ప్రదక్షణ చేసేందుకు భక్తులకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే యాదగిరిగుట్టలో ఉన్న పాత ఆచారాలను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. గిరి ప్రదక్షిణ అనగానే మనకు గుర్తుకువచ్చేది 14 కిలోమీటర్ల అరుణాచల గిరిప్రదక్షిణ. మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని భక్తులు గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ యాదాద్రి గిరి ప్రదక్షణకు కూడా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. యాదగిరిగుట్ట కొండపై జ్వాలా నారసింహుడు, గండభేరుండ నారసింహుడు, యోగ నారసింహుడు, ఉగ్ర నరసింహుడు, లక్ష్మీ నరసింహుడు స్వయంభువులుగా వెలసిన పంచ నారసింహ క్షేత్రంగా ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఏళ్లుగా స్థానిక భక్తులు మాత్రమే గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతోంది. అయితే 2016లో కోట్లాది రూపాయలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఇందులో బాగానే కొండపై స్వామివారి సన్నిధిలో భక్తులకు బస చేసే అవకాశం, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం, కొండపైకి ఆటోలను అనుమతించడం వంటి అంశాలను పునరుద్ధరించింది.

# అసలు రైతులను గుర్తించే పనిలో ప్రభుత్వం

- పెద్దుల, పెత్తందార్లు, అధికారుల భూములకు నో
- రుణమాఫీకి ముందే లెక్కతేల్చనున్న సర్వే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతుభరోసా మాదిరే రుతు రుణమాఫీకి కూడా విధివిధానాలు రాబోతున్నాయి. ఇందుకు పేదరికమే గీటురాయి కానుంది. అసలుసిసలు రైతులను గుర్తించబోతున్నారు. మోతుబరి రైతుల రుణాలను లెక్కలోకి తీసుకోవద్దన్న సూచనలు వచ్చాయి. దీంతో కేవలం వ్యవసాయం కోసం రుణాలు తీసుకున్న బక్కరైతులకే లబ్ధి చేరూర్చేలా రుణమాఫీని చేయబోతునట్లు సమాచారం.'పీఎం కిసాన్' పథకంలో ఉన్న నిబంధనలనూ రుణమాఫీలో అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.
దీనిపై దాదాపు తుది నిర్ణయానికి వచ్చినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.దీని ప్రకారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆదాయ పన్ను కడుతున్న వారికి రుణమాఫీ అందేందుకు అవకాశం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, మిగతా చిన్న ఉద్యోగస్తులు కూడా వివిధ అవసరాల నిమిత్తం ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారన్న అంశం తెరమీదకు వచ్చింది. రిటర్నులు దాఖలు చేశారన్న కారణంతో ఆ రైతులను మాఫీ నుంచి మినహాయించే అవకాశాలు లేవని, ఆదాయ పన్ను కడుతున్న వారినే మినహాయించే ఆలోచన ఉందని తెలుస్తోంది. ఆ మేరకు ఐటీ రిటర్నులు దాఖలుచేస్తున్న చిన్న రైతులకు, చిన్న ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ÷ఖటన్నింటి పై ఏంచేయాలనేదానిపై 4రోజుల్లో మంత్రివర్గ సమావేశం నిర్వహించి రుణమాఫీ అమలుకు తీసుకోవాల్సిన విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేయనుంది. రైతులకు రుణమాఫీని తొలి ఏకాదశి, అంటే జూలై 17న మొదలుపెట్టనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రుణమాఫీ ప్రక్రియను జూలైలోనే ప్రారంభిస్తే అప్పటికే వ్యవసాయ పనులు ముమ్మరమై పెట్టుబడి అవసరమైన రైతులకు మళ్లీ రుణం తీసుకునేందుకు అవకాశం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జూలైలో




ప్రారంభించి ఆగస్టు వరకు మొత్తం 3 విడతల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిధుల సమీకరణ కొలిక్కివస్తుండటంతో.. అన్నదాతలకు హామీనిచ్చిన ఆగస్టు 15 వరకు కాకుండా.. ఒక నెల ముందుగానే ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు పీఎం కిసాన్‌లో అమలుచేస్తున్న నిబంధనలను రుణమాఫీకి కూడా వర్తింపజేసినా ఈ పథకం కోసం రూ.25వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు భూమి పాస్‌బుక్, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులతో పాటు బ్యాంకుల ఖాతాలను ప్రామాణికంగా తీసుకుంటారు. అదే విధంగా ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేవరకు రైతులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను కూడా ఏర్పాటుచేయనున్నారు. ఈ క్రమంలో అసలు రైతులను కూడా గుర్తించి రికార్డులు నమోదు చేయనున్నారు. రుణాలను తీసుకుని ఏయే పంటలు వేశారన్నది కూడా లెక్కలోకి రానుంది.

# కొత్త సారథి వేటలో బీజేపీ

- తెరపైకి పులువురు నేతల పేర్లు
- అసెంబ్లీ, పార్లమెంట్ గెలుపుతో సమర్థనేత కోసం చూపు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించ డంతో బిజెపిలో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో మరింతగా విస్తరించాలని చూస్తోంది. పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు నాయకులను అన్వేషిస్తోంది. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రమం త్రిగా మరోమారు ప్రమాణం చేయడంతో ఆయన స్థానంలో మరొకరిని నియమించేం దుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎంపిక జరుగనుందని ప్రచారం సాగుతోంది . బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్ల శాతంతో పాటు సీట్లను పెంచుకుంటూ రాష్ట్రంలో క్రమంగా బలపడుతోంది. రాష్ట్రంలో ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి, కేంద్ర కేబినెట్‌లోకి వెళ్లారు.
దీంతో రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. తెలంగాణ బీజేపీ శ్రేణులను నడిపించబోయే కొత్త సారథి ఎవరు? రేసులో ఉన్న నేతల్లో ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి? 2028లో తెలంగాణలో అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీ.. దానిని సాధించే సత్తా ఉన్న సారథి కోసం వెదుకుతోంది. తెలంగాణలో కమల రథాన్ని ముందుకు దూకించి, అధికార పీఠం దిశగా దూసుకుపోయే సమర్థుల కోసం వేట ప్రారంభించింది. అలాగే బీజేపీ స్టేట్ చీఫ్ పోస్ట్ కోసం నేతల మధ్య పోటీ పెరిగింది. ఈ రేసులో పలువురు నేతలు పోటీ పడుతున్నారు. ప్రస్తుతానికి దక్షిణాదిలో బీజేపీ వేగంగా విస్తరిస్తున్న రాష్ట్రం.. తెలంగాణ. అందుకే ఈ రాష్ట్రంపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటివరకూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి.. కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లిపోవడంతో.. కొత్త అధ్యక్షుడి నియామకంతో పాటు బూత్ స్థాయిలో సంస్థాగత మార్పులకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడి రేసులో అధిష్ఠానం ముందు కొన్ని పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్, డీకే అరుణ రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, రామచందర్ రావులు సహా పలువురు నేతలు రేసులో ఉన్నారు. వీళ్లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందా అనే ఆలోచనలో కమలం పార్టీ ఉంది . మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్‌కు తెలంగాణ బీజేపీ పగ్గాలు దక్కడం ఖాయమని జోరుగా ప్రచారం సాగింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, హుజూరాబాద్‌లో పోటీ చేసి పరాజయం పాలైన ఈటలకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పార్టీ మరో అవకాశం ఇచ్చింది. ఎంపీగా గెలిచి ఢిల్లీ వెళ్లిన ఈటల.. కేంద్ర మంత్రి పదవి సైతం ఆశించారు.కానీ అది దక్కలేదు. అయితే ఈటలకు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించబోతున్నారని కొందరు చెప్పుకుంటోంది. ఈటలకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే.. లోకల్ బాడీ ఎన్నికలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటొచ్చని బీజేపీ అధిష్ఠానం భావిస్తోందని కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా పార్టీ అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు ఈటల వర్గీయులు చెబుతున్నారు.ఇక కేంద్ర మంత్రివర్గంలో స్థానం ఆశించిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందనే దానిపై అధిష్ఠానం సమాలోచనలు చేస్తున్నట్లు బీజేపీ




వర్గాలు చెబుతున్నాయి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న డీకే అరుణ.. ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. పైగా రేవంత్ ఇలాకాలో ఎంపీగా గెలిచి తన సత్తా ఏంటో చాటి చెప్పారు. దీంతో ఆమె పేరును పార్టీ పరిశీలిస్తోంది. పైగా ఉత్తర తెలంగాణ నుంచి బండి సంజయ్‌కు, హైదరాబాద్ నుంచి కిషన్ రెడ్డికి కేంద్ర మంత్రి వర్గంలో ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందనేది పార్టీ ఆలోచనగా తెలుస్తోంది. సీఎం రేవంత్ రాజకీయాన్ని తట్టుకుని రాష్ట్రంలో బీజేపీని ముందుకు తీసుకువెళ్లాలంటే డీకే అరుణెళి కరెక్ట్ అనే ఆలోచనలో ఉందట పార్టీ అధిష్ఠానం. ఇక మెదక్ ఎంపీగా గెలిచిన రఘునందన్‌రావు.. రాష్ట్ర పార్టీ పగ్గాలు దక్కించుకోవాలని భావిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం, మాజీ సీఎం కేసీఆర్ సొంత ఇలాకాలో విజయం సాధించడం.. రఘునందన్‌కు కలిసి వచ్చే అంశాలు. మంచి వాగ్దాటి కలిగి ఉండడం, ప్రత్యర్థి పార్టీల విమర్శలను తిప్పికొట్టడంలో తనకు తానే సాటి, తనతో తనకే పోటీ. ఇదే ఇప్పుడు అధిష్ఠానం మదిలో ఆయనను పడేలా చేసింది. పార్టీ అధ్యక్ష రేసులో రఘునందన్ పేరును కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఇక నిజామాబాద్ నుంచి వరుసగా రెండోసారి గెలిచిన ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా కేంద్ర మంత్రి వర్గంలో స్థానం ఆశించి భంగపడ్డారు. ఇప్పుడు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతల కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ట. బీజేపీ చీఫ్ సీటు బీసీలకు ఇచ్చే అవకాశం ఉండడంతో అరవింద్ వర్గం బోలెడు ఆశలు పెట్టుకుంది. వీళ్లతో పాటు కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న వెంకటరమణారెడ్డి సైతం అధ్యక్ష రేసులో ఉన్నారు. అయితే ఇప్పటికే బీజేఎల్పీ బాధ్యతలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహేశ్వర్‌రెడ్డికి ఇచ్చిన నేపథ్యంలో పార్టీ పగ్గాలు బీసీకి ఇచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయంటున్నారు. అయితే మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్‌కు మంత్రి వర్గంలో అవకాశం ఇచ్చిన నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన అరవింద్‌కు కొత్త బాధ్యతలు ఇస్తారా లేదా అన్నది ఆసక్తి కరంగా మారింది. తెర వెనుక మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేస్తున్నారట. పార్టీలో చాలాకాలంగా పనిచేస్తున్న మురళీధర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, చింతల రాంచంద్రారెడ్డి, పేరాల చంద్రశేఖర్, ఆచారి పేర్లు సైతం వినపడుతున్నాయి. వీళ్లలో అధిష్ఠానం ఎవరివైపు మొగ్గుచూపుతుందనేది ఆసక్తిగా మారింది. ఏది ఏమైనా జాతీయ అధ్యక్షుడి నియామకం తర్వాతే పదవులు భర్తీ చేసే అవకాశం ఉంది.

# గుత్తాపై గుర్రుగా ఉన్న గులాబీ బాస్

- మండలి ఛైర్మన్‌గా గుత్తాను తొలగించే ఎత్తులు
- పండలిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పై ఎత్తులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎన్నికల హడావిడి ముగియడంతో ఇక రాజకీయ ఎత్తులు,పైఎత్తులకు తెలరలేవనుంది. ఎవరు ఎటువైపు ఉంటారన్నది తేలనుంది. మొత్తంగా బిఆర్‌ఎస్ రాజకీయంగా భారీ మూల్యాన్ని చెల్లించుకుంటుందనడంలో సందేహం లేదు. మరో ఐదేళ్ల వరకు బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అప్పటి వరకు కేసులు, అవినీతి వ్యవహారాలతో బిఆర్‌ఎస్ మరింతగా మూల్యం చెల్లలించుకో తప్పదు. ఈ క్రమంలో బిజెపి, అధికార కాంగ్రెస్‌ల మధ్యనే రాజకీయం నడవనుంది. అలాగే శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు సన్నద్ధమవుతోందన్న ప్రచారం వినిపిస్తోంది. ఈ క్రమంలో మండలి ఛైర్మన్ గుతాపై బీఆర్‌ఎస్ పెట్టడం ద్వారా పట్టు సాధించాలని బిఆర్‌ఎస్ ప్రతివ్యూహాలు పన్నుతోంది. అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారనున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మధ్య పట్టు కోసం తెలంగాణ శాసన మండలి వేదికకానుందనడంలో సందేహం లేదు. ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్‌ఎస్ అధిష్ఠానం రెడీ అవుతోందని తెలుస్తోంది. ఇకపోతే మండలి ఛైర్మన్ గుత్తా సహా మెజార్టీ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం కూడా ఉంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో పట్టుకు కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్‌ఎస్ అధిష్టానం వ్యూహాలు పన్నుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలోరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో స్థానిక సంస్థలను అన్నింటిని కైవసం చేసుకుం టోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందుభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గట్టి పట్టునే సాధించింది. మరోవైపు బీఆర్‌ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్‌ఎస్ భావిస్తోంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతు న్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్‌ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్‌ఎస్‌లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్‌ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్‌ఎస్‌పై ఫైర్ అయ్యారు. కేసిఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్‌ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్‌ఎస్ వర్గాల్లో



జరుగుతోంది. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి..
తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి ఛైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్‌ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. ఛైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్‌ఎస్ తరఫున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీకి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్ కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా.. మండలిలో మాత్రం బీఆర్‌ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో 'ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినపుడు శాసనసభలో బీఆర్‌ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్‌దే ఆధిపత్యం ఉండేది. అప్పట్లో.. అధికార బీఆర్‌ఎస్ మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పై బీఆర్‌ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి ఛైర్మన్ పై బీఆర్‌ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్‌ఎస్ ఆధిపత్యాన్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గు చూపుతోంది. బీఆర్‌ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలిలో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో బిఆర్‌ఎస్‌కు చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# సింగరేణి ఉద్యోగులకు హెచ్చరిక.. డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సింగరేణిలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.
సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లంచ్ బ్రేక్‌లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు/ ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు.
గతంలో సింగరేణి ఆస్పత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.
బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి ,



తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.
ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు.

## సినిధాత్రి

# మాస్ టార్గెట్‌గా మిస్టర్ బచ్చన్



అగ్రహీరో రవితేజ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. హరీశ్‌శంకర్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్ర నిర్మాణం పూర్తికావస్తున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఓ షో రీల్ వీడియోను రిలీజ్ చేశారు. రవి తేజ ట్కస్టైలిష్, మాస్ క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఈ వీడియో సాగింది. ఇందులో జగపతిబాబు కూడా ఓల్డ్ గెటప్పులో క్రూరమైన విలన్‌గా కనిపిస్తున్నారు. స్వతహాగా అమితాబ్ అభిమాని అయిన రవితేజా.. ఈ వీడియో చివర్లో బిగ్‌బీని ఇమిటేట్ చేస్తూ అభిమానుల్ని అలరించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సచిన్ ఖేడేకర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్, సంగీతం: మిక్కీ జె.మేయర్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల.



# అది కచ్చితంగా ఆచరిస్తా

బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాక రష్మిక తీరే మారిపోయింది. తన ఫొటో షూట్‌లతో అక్కడి హీరోయిన్లను కూడా షాక్‌కి గురిచేస్తున్నది ఈ బెంగళూరు భామ. రీసెంట్‌గా సముద్రతీరాన పసుపురంగు మోడ్రన్‌డ్రెస్‌లో రష్మిక చేసిన ఫొటో షూట్ బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. అక్కడి కుర్రకారుకైతే కలలరాణిగా మారింది రష్మిక. ఈ ఫొటోలను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసి 'మీకే అధిక ప్రాధాన్యత.. ఇచ్చుకోండి..' అంటూ క్యాప్షన్ జతచేసింది.

ఇక అభిమానులు కామెంట్లతో చెలరేగిపోతున్నారు. బాలీవుడ్ కెళ్లగానే ఈ మేకోవర్ ఏంటి? అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 'రోమ్‌లో ఉన్నవాళ్లు రోమన్స్‌లా బతకాలి.. అనేది పెద్దలమాట. నేను అది కచ్చితంగా ఆచరిస్తా. బాలీవుడ్‌లో ఎలా ఉండాలో అలా ఉంటేనే అవకాశాలు. అయితే నటిగా నాకంటూ కొన్ని పరిధులున్నాయి. వాటిని మాత్రం అతిక్రమించను. ఏ భాషలో నటిస్తే, ఆ భాష అమ్మాయిగా మారిపోవడం నాకిష్టం' అని చెప్పకొచ్చింది నేషనల్ క్రష్ .

# బెస్ట్ ట్రైలర్‌గా అక్షయ్ కుమార్ సర్ఫీరా

బాలీవుడ్ యాక్టర్ అక్షయ్ కుమార్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి 'సర్ఫీరా' కోలీవుడ్ స్టార్ లేడీ డైరెక్టర్ సుధా కొంగర –సూర్య కాంబోలో వచ్చిన సూరారై పోట్రు (ఆకాశం నీ హద్దురా) చిత్రానికి హిందీ రీమేక్‌గా వస్తోంది. ఈ చిత్రంలో సూర్య అతిథి పాత్రలో నటించాడు. తాజాగా విడుదల చేసిన సర్ఫీరా ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఒరిజినల్ వెర్షన్‌లో సూర్యను మించిపోయేలా అక్షయ్ కుమార్ తన పాత్రలో జీవించేశాడని ట్రైలర్‌తో అర్థమవుతుందంటున్నారు మూవీ లవర్స్. అంతేకాదు గత ఐదేళ్లలో విడుదలైన అక్షయ్ కుమార్ ట్రైలర్స్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ట్రైలర్ ఇదేనని చెబుతున్నారు. అబండెన్షియా ఎంటర్‌టైన్‌మెంట్, సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, కేప్ ఆఫ్ గుడ్ ఫిలిమ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. తనిష్క్ బాగ్చీ, జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. జులై 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.







# హను రాఘవపూడి డైరెక్షన్‌లో ప్రభాస్

అందాల రాక్షసి సినిమాతో ఎంట్రీతోనే మంచి సక్సెస్ అందుకున్నాడు హను రాఘవపూడి ఆ తర్వాత పలు సినిమాలు తెరకెక్కించిన ఈ టాలెంటెడ్ డైరెక్టర్ 2022లో సీతారామం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తర్వాత కొత్త సినిమా ఏం ప్రకటించలేదు. తాజాగా ఆసక్తికర అప్‌డేట్ ఒకటి ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. గ్లోబల్ స్టార్ ప్రభాస్ కు కథను వినిపించాడని, ఫైనల్ డ్రాఫ్ట్ చూసిన ప్రభాస్ ఇంప్రెస్ అయ్యాడని ఓ వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ చిత్రం సీతారామం, రాధేశ్యామ్ లా వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగనుండగా.. కొన్ని ఎపిసోడ్స్‌లో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నాడట. అంతేకాదు ప్రభాస్ మొదట లుక్ టెస్ట్, ఫొటోషూట్ చేయాలని హను రాఘవపూడికి సూచించాడని మరో ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. ఇదే నిజమైతే రాబోయే రోజుల్లో ఈ ఇద్దరి కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై మెరువడం ఖాయమైనట్టే. హను రాఘవపూడి మరి ప్రభాస్‌ను ఎలా చూపిస్తాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తోన్న సలార్ 2ను పూర్తి చేయనున్నాడు. ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ డిసెంబర్‌లో మొదలు పెట్టబోతున్నాడు. ప్రభాస్ ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ (%ఖుశ్రీ౯ఆ 2898 ాుణ%)తోపాటు మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్, ప్రశాంత్‌నీల్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్ 2 సినిమాలు చేస్తున్నాడు. కాగా ప్రస్తుతం ఈ పాన్ ఇండియా స్టార్ ఫోకస్ అంతా కల్కి 2898

# ఆలస్యంగా పుష్పరాజ్ ఆగమనం

'పుష్ప'గా అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ బాక్సాఫీస్ వద్ద చేసిన హంగామా అంతాఇంతాకాదు. ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా 'పుష్ప–2' రాబోతున్నది. ఈ సినిమాపై అంచనాలు ఆకాశమే హద్దు అనేలా ఉన్నాయి. 'పుష్ప–2'ను ఆగస్ట్ 15న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. షూటింగ్ పార్ట్‌తోపాటు, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి కాకపోవడంతో, క్వాలిటీ తగ్గకుండా.. అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో 'పుష్ప–2' విడుదలను డిసెంబర్ 6కి వాయిదా వేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.



రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్.

# తెలుగు సినిమా నాకు ప్రత్యేకం

టాలీవుడ్‌పై అపారమైన ప్రేమను కురిపించేస్తున్నది అందాలభామ పూజాహెగ్డే. రీసెంట్‌గా సూర్య హీరోగా రూపొందుతోన్న ఓ తమిళ సినిమా ఛాన్స్‌ని కొట్టేసిన పూజా.. ఇటీవలే ఓ హిందీ సినిమాకు కూడా ఓకే చెప్పింది. తెలుగులో అవకాశాలు లేకపోయినా ఇతర భాషల్లో అవకాశాలను సొంతం చేసుకుంటున్నది. ఇటీవల అభిమానులతో జరిపిన చిట్‌చాట్‌లో తెలుగు సినిమాపై ఎక్కడలేని ప్రేమని చూపించేసింది పూజా. అన్ని భాషల్లో నటిస్తున్నారు కదా.. నటిగా మీ ప్రయారిటీ ఏ భాషకిస్తారు? అనడిగితే..

'నటనకు ప్రాంతీయభేదం లేదు. ఏ భాషలోనైనా నాకు కంఫర్ట్‌గానే ఉంటుంది. అయితే.. తెలుగు సినిమా నాకు ప్రత్యేకం. ఎందుకంటే.. నాకంటూ ఓ ఐడెంటిటీని ఇచ్చింది తెలుగు సినిమానే. నేను ఎన్ని భాషల్లో నటించినా.. తెలుగులో అవకాశం వస్తే మాత్రం కాస్త ఎక్కువ ఆనందిస్తా. త్వరలో తెలుగులో ఓ మంచి సినిమా చేస్తా.' అంటూ చెప్పుకొచ్చింది పూజా హెగ్డే.






# అధ్యక్షుడి పర్యటన వేళ తీవ్ర కలకలం



## అమెరికాలో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌ను దోచుకున్న దొంగలు

**డేస్క్, నేటిధాత్రి:**
అగ్రరాజ్యం అమెరికాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అధ్యక్షుడికి భద్రత కల్పించే సీక్రెట్ సర్వీస్ విభాగం లోని ఓ సభ్యుడిని కొందరు దొంగలు దోచుకోవడం చర్చనీయాంశమవుతోంది. ప్రెసిడెంట్ జో బైడెన్ కాలిఫోర్నియా పర్యటన సందర్భంగా ఈ ఘటన వెలుగు చూసింది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో కలిసి గత శనివారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాస్ ఏంజెల్స్‌లో ఫండ్ రైజింగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా స్థానిక పోలీసులతోపాటు యూఎస్ సీక్రెట్ సర్వీస్ విభాగం అధ్యక్షుడి భద్రతను చూసుకుంది. ఈ కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్తున్న ఓ సీక్రెట్ ఏజెంట్‌ను కొందరు దుండగులు దారిలో అడ్డగించి దోచుకున్నారు. టూస్టిన్ అనే ప్రాంతంలో తుపాకీతో బెదిరించి అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తీసుకెళ్లిపోయారు. ఈ ఘటనను సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఆంటోనీ గుగ్లెమొనీ ధ్రువీకరించారు. ఈ ఘటనలో సీక్రెట్ ఏజెంట్ తన వద్ద ఉన్న సర్వీస్ గన్‌తో ఫైరింగ్ కూడా చేసినట్లు చెప్పారు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

# అమెరికాలో భారత యువతిని కాల్చిచంపిన భారత సంతతి వ్యక్తి




**వాషింగ్టన్, నేటిధాత్రి:**
అమెరికాలోని న్యూజెర్సీలో భారత సంతతికి చెందిన ఓ యువకుడు జరిపిన కాల్పుల్లో భారత యువతి ప్రాణాలు కోల్పోగా, మరో యువతి తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా పంజాబ్‌కు చెందినవారు. మీడియా కథనాల ప్రకారం, నిందితుడు గౌరవ్ గిల్ (19) వాషింగ్టన్‌లోని కెంట్‌లో ఉంటున్నాడు. జస్వీర్ కౌర్ (29), గగన్‌దీప్ కౌర్ (20) ఒకే ఇంట్లో ఉంటున్నారు. గౌరవ్, గగన్‌దీప్ పంజాబ్‌లోని నకోదర్‌లో ఐఈఎల్‌టీఎస్ కోచింగ్ సెంటర్‌లో కలిసి చదివారు. జస్వీర్ కార్టెరెట్‌లోని అమెజాన్ ఫెసిలిటీలో, ఆమె భర్త ట్రక్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. బుధవారం జస్వీర్ నిద్రపోతున్న సమయంలో నిందితుడు గౌరవ్ వారి ఇంటి వద్దకు వచ్చాడు. గగన్‌దీప్‌తో గొడవపడ్డాడు. ఆమె జస్వీర్‌ను పిలిచింది. గౌరవ్‌కు జస్వీర్ సర్దిచెప్పబోయారు. వెంటనే గౌరవ్ కాల్పులు జరిపాడు. దీంతో జస్వీర్, గగన్‌దీప్ తీవ్రంగా గాయపడ్డారు. జస్వీర్ దవాఖానలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. గగన్‌దీప్ పరిస్థితి విషమంగా ఉంది.

# ఉత్తర కొరియా పర్యటనకు పుతిన్



**సియోల్, నేటిధాత్రి:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళ, బుధవారాల్లో ఉత్తర కొరియాలో పర్యటించబోతున్నారు. ఇరు దేశాలు ఈ మేరకు ప్రకటనలను జారీ చేశాయి. పుతిన్ ఈ దేశంలో పర్యటిస్తుండటం 24 ఏళ్లలో ఇదే తొలిసారి. అమెరికాను ఈ రెండు దేశాలు వేర్వేరుగా ఎదుర్కొంటున్న తరుణంలో పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ భేటీ కాబోతున్నారు. సైనిక సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై వీరు చర్చలు జరిపే అవకాశం ఉంది. రష్యా నుంచి ఆర్థిక సహకారం, సాంకేతిక పరిజ్ఞానాలను తీసుకుని, ఆ దేశానికి అవసరమైన ఆయుధాలు, క్షిపణులను ఉత్తర కొరియా ఇస్తున్నదని అమెరికా, దక్షిణ కొరియా ఆరోపిస్తున్నాయి.




# పాకిస్థాన్ కన్నా ఇండియా వద్దే అణ్వాయుధాలు ఎక్కువ !

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశాలపై స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఐపీఆర్ఐ) కొత్త నివేదికను రిలీజ్ చేసింది. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనా, ఇండియా, పాకిస్థాన్ లాంటి దేశాలు తమ అణ్వాయుధా సంపదను మరింత ఆధునీకరిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. గత ఏడాది అణ్వాయుధ ఆధునీకరణ ఎక్కువ సంఖ్యలో జరిగినట్లు స్వీడన్ సంస్థ తన రిపోర్టులో తెలిపింది. 2023లో చైనా వద్ద 410 అణ్వాయుధాలు ఉన్నాయని, అయితే 2024 జనవరి నాటికి ఆ సంఖ్య 500 దాటినట్లు ఎస్ఐపీఆర్ఐ తెలిపింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కూడా ఆ సంస్థ తన రిపోర్టులో వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2100 అణ్వాయుధాలు.. బాలిస్టిక్ మిస్సైళ్ల ద్వారా వినియోగించేందుకు సంసిద్ధంగా ఉన్నాయని రిపోర్టులో తెలిపారు. దీంట్లో అమెరికా, రష్యా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే చైనా ప్రస్తుతం తన వార్‌హెడ్స్‌ను ఎక్కువ సంఖ్యలో సంసిద్ధం చేసినట్లు తెలుస్తోందని రిపోర్టులో వెల్లడించారు. ఎస్ఐపీఆర్ఐ ప్రకారం 9 దేశాలు మాత్రం తమ అణ్వాయుధాలను ప్రతి నిత్యం ఆధునీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12,121 వార్‌హెడ్స్ ఉన్నాయని, దాంట్లో మిలిటరీ వద్దే సుమారు 9,585 ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా దేశాల తరహాలోనే పలురకాల అణ్వాయుధాలను వాడేందుకు ఇండియా, పాక్, నార్త్ కొరియా కూడా చూస్తున్నట్లు ఎస్ఐపీఆర్ఐ తెలిపింది. అమెరికా, రష్యా వద్ద 90 శాతం అణ్వాయుధాలు ఉన్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. అయితే పాకిస్థాన్‌తో పోలిస్తే ఇండియా వద్దే ఎక్కువ సంఖ్యలో అణ్వాయుధాలు ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది జనవరి నాటికి ఇండియా వద్ద 172 ఉండగా, పాకిస్థాన్ వద్ద 170 అణ్వాయుధాలుఉన్నట్లు స్పష్టమైంది. 2023లో ఇండియా తన సంఖ్యను స్వల్పంగా పెంచుకున్నట్లు రిపోర్టులో తెలిపారు. లాంగ్ రేంజ్ ఆయుధాలను వృద్ధి చేయడంలో ఇండియా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోందని, అవి చైనాను టార్గెట్ చేసేలా తయారు చేస్తున్నట్లు రిపోర్టులో పేర్కొన్నారు. రష్యా, అమెరికా వద్ద ఎన్ని ఐసీబీఎంలు ఉన్నాయో .. అదే సంఖ్యలో చైనా వద్ద కూడా ఆ ఆయుధాలు ఉండి ఉంటాయని రిపోర్టులో అంచనా వేశారు.

# జర్మనీలో 23 వేల కోట్ల కొకైన్ స్వాధీనం



**బెర్లిన్, నేటిధాత్రి:**
జర్మనీలో రూ. 23 వేల కోట్ల విలువైన కొకైన్ పట్టుబడింది. ఏడుగురిని అరెస్ట్ చేశామని అధికారులు తెలిపారు. డ్యుసెల్‌డోర్ఫ్ నగరంలోని ప్రాసిక్యూటర్లు మాట్లాడుతూ, కొలంబియా అధికారుల సమాచారం మేరకు 35.5 మెట్రిక్ టన్నుల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హాంబర్గ్ పోర్టులో 25 టన్నులు, రాడర్‌డామ్ పోర్టులో 8 టన్నులు, కొలంబియాలో 3 టన్నుల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. జర్మనీ, బల్గేరియా తదితర దేశాలకు చెందిన నిందితులు లాటిన్ అమెరికా నుంచి యూరప్ దేశాలకు గత ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు మధ్యలో కొకైన్‌ను పెద్ద ఎత్తున తరలించారని చెప్పారు.

# దేశంలోని 40 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు..!



**డేస్క్, నేటిధాత్రి:**
దేశంలోని 40 విమానాశ్రయాల్లో బాంబులు పెట్టామంటూ దుండగులు బెదిరింపు ఈ మెయిల్స్ పంపారు. బాంబులతో ఆయా ఎయిర్‌పోర్టులను పేల్చివేయబోతున్నామంటూ ఆ ఈ మెయిల్స్‌లో హెచ్చరించారు. బెదిరింపు ఈ మెయిల్స్ అందుకున్న 40 విమానాశ్రయాల్లో ఢిల్లీలోని ఇంధిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం, వడోదర, కోల్‌కత, జైపూర్ ఎయిర్‌పోర్టులు కూడా ఉన్నాయి. దాంతో ఆయా విమానశ్రయాల్లో తీవ్ర కలకలం చెలరేగింది. దాంతో దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టుల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ ఎయిర్‌పోర్టుల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఒకే దగ్గర నుంచి వచ్చాయా, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యాపిల్‌పై 53 కోట్లకు భర్త దావా



లండన్, నేటిధాత్రి:
తాను డిలీట్ చేసిన మెసేజ్‌లు చూసిన భార్య విడాకులకు దరఖాస్తు చేయడంతో తట్టుకోలేకపోయిన ఓ వ్యాపారవేత్త టెక్ దిగ్గజం యాపిల్‌పై రూ. 53 కోట్లకు దావా వేశాడు. ఇంగ్లండ్‌కు చెందిన ఆయన తన ఐఫోన్‌లోని ఐ మెసేజ్ యాప్ నుంచి సెక్స్ వర్కర్లతో చాట్ చేసేవాడు. అవి భార్య కంట పడకుండా డిలీట్ చేస్తూ జాగ్రత్త పడేవాడు. అయితే, తన ఫోన్ ఐడీనే కుటుంబం ఉపయోగించే ఐమ్యాక్‌కు లింక్ చేసిన విషయాన్ని మర్చిపోయాడు. చాటింగ్ మెసేజ్‌లను ఫోన్‌లో డిలీట్ చేసినప్పటికీ ఐమ్యాక్‌లో అలానే ఉండిపోయాయి. ఒకరోజు వాటిని చూసిన ఆయన భార్య.. విడాకులకు దరఖాస్తు చేసింది. దీంతో సదరు వ్యాపారవేత్త యాపిల్‌పై కోర్టుకెక్కాడు. విడాకులు మంజూరైతే ఆమెకు దాదాపు రూ. 53 కోట్లు చెల్లించాల్సి వస్తుందని, కాబట్టి వాటిని ఇప్పించాలని కోర్టును ఆశ్రయించాడు. ఫోన్‌లో మెసేజ్‌లు డిలీట్ చేస్తే మొత్తంగా డిలీట్ అయ్యాయనే అనుకుంటామని, ఈ విషయంలో యాపిల్ కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నది అతడి వాదన. మెసేజ్‌లు డిలీట్ చేసినప్పుడు ఆ డివైజ్‌లో మాత్రమే డిలీట్ అయినట్టు మెసేజ్ వస్తే యూజర్లు అప్రమత్తమవుతారని, ఈ విషయంలో యాపిల్ విఫలమైందని, కాబట్టి తనకు జరిగిన నష్టానికి పరిహారం ఇప్పించాలని ఆ పిటిషన్‌లో కోరాడు.

# భారత్-శ్రీలంక మధ్య వారధి!



**కొలంబో, నేటిధాత్రి:**
భారత్-శ్రీలంక మధ్య ప్రతిపాదిత వారధి నిర్మాణంపై శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె కీలక ప్రకటన చేశారు. రెండు దేశాల మధ్య భూఅనుసంధానం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం తుది దశకు వచ్చిందని తెలిపారు. గత ఏడాది జూలైలో భారత పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య బ్రిడ్జి నిర్మాణంపై ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో రణిల్ విక్రమసింఘె చర్చలు జరిపారు. ప్రతిపాదిత బ్రిడ్జి నిర్మాణంపై వచ్చే వారం భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ శ్రీలంక పర్యటన సందర్భంగా కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నదని వార్తా సంస్థ పీటీఐ పేర్కొన్నది. కాగా, భూ అనుసంధాన ప్రతిపాదన శ్రీలంక నుంచే వచ్చిందని గతంలో భారత ప్రభుత్వం పేర్కొన్నది. భారత్ నుంచి శ్రీలంకలోని ట్రింకోమలీ, కొలంబో పోర్టులను మధ్య వారధి ప్రతిపాదనలో ఉన్నదని వార్తలు వచ్చాయి.



# క్రీడాధాత్రి

## సాయి కిరణ్‌కు స్వర్ణం

- హెప్టథ్లాన్‌లో శ్రీతేజకు కాంస్యం
- జాతీయ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఛత్తీస్‌గఢ్ లోని బిలాస్‌పూర్ వేదికగా జరిగిన 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అథ్లెట్లు సత్తా చాటారు. రాష్ట్రానికి చెందిన యువ అథ్లెట్ సాయి కిరణ్ షాట్‌పుట్‌లో స్వర్ణం సాధించగా హెప్టథ్లాన్‌లో మన అమ్మాయి శ్రీతేజ మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. పురుషుల షాట్‌పుట్ ఈవెంట్‌లో సాయికిరణ్.. ఇనుపగుండును 18.36 మీటర్లు విసిరి పసిడి దక్కించుకుని రాష్ట్రానికి తొలి పతకాన్ని అందించాడు. ఇక శ్రీతేజ.. 4,136 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. రిని ఖాటూన్ (పశ్చిమబెంగాల్– 4,357), దుర్గాశ్రీ దినేశ్ (తమిళనాడు 4,158) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. తెలంగాణకే చెందిన కేతావత్ సింధు.. 3,680 పాయింట్లతో ఏడో స్థానం దక్కించుకుంది.

## భారత ఫుట్‌బాల్ హెడ్‌కోచ్ ఇగార్ స్టిమాక్‌పై వేటు

**ఢిల్లీ,** భారత ఫుట్‌బాల్ హెడ్‌కోచ్ ఇగార్ స్టిమాక్‌పై వేటు పడింది. ఐదేండ్లుగా 'బ్లూ టైగర్స్'కు హెడ్‌కోచ్‌గా ఉన్న స్టిమాక్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్టు ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఫిఫా వరల్డ్ కప్ –2026లో ఆసియా రీజియన్ నుంచి కీలకమైన మూడో రౌండ్‌కు అర్హత సాధించడంలో భారత్ దారుణంగా విఫలమైన నేపథ్యంలో ఏఐఎఫ్ఎఫ్ ఈ నిర్ణయం తీసుకుంది. 'ఫిఫా వరల్డ్ కప్ అర్హత రౌండ్లలో భారత ప్రదర్శన తీవ్రంగా నిరాశపరిచింది. జట్టును గెలుపుబాట పట్టించేందుకు కొత్త కోచ్ అవసరమని సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేశారు. స్టిమాక్ పదవీకాలం ముగిసిందని ఉత్తర్వులు జారీ చేశాం.' అని ప్రకటనలో పేర్కొంది.









## బీసీసీఐతో జూమ్ కాల్..

## గంభీర్ ఇంటర్వ్యూ ఎప్పుడంటే..?

**డెస్క్, నేటిధాత్రి:**

భారత పురుషుల జట్టు కొత్త హెడ్ కోచ్ పదవిని చేపట్టేందుకు మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ రెడీ అయిపోయాడు. టీ20 వరల్డ్ కప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని గంభీర్ భర్తీ చేయనున్నాడు. కోచ్ పదవి కోసం మరెవరూ దరఖాస్తు చేయకపోవడంతో బీసీసీఐ గౌతీని ఇంటర్వ్యూ చేయనుంది. జూన్ 18 మంగళవారం నాడు 'జూమ్' కాల్ లో గంభీర్‌ను భారత క్రికెట్ సలహా కమిటీ ప్రశ్నించనుంది. ఈ ఇంటర్వ్యూ అనంతరం కోచ్‌గా గంభీర్ పేరును బీసీసీఐ అధికారికంగా ప్రకటించే అవకాశముంది. టీమిండియా ప్రధాన కోచ్ పదవిని స్వీకరించేందుకు గంభీర్ కొన్ని షరతులు పెట్టాడు. అందులో ఒకటి తనకు నచ్చిన సహాయక సిబ్బంది ని తెచ్చుకునేందుకు అనుమతించాలని గంభీర్ పట్టు పట్టాడు. దాంతో, మొదట్లో తటపటాయించిన బీసీసీఐ పెద్దలు చివరకు అతడి అన్ని షరతులకు అంగీకరించారు. దాంతో, ఫీల్డింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాంటీ రోడ్స్ పేరు తెరపైకి రావడం చూశాం. గౌతీ, రోడ్స్.. ఇద్దరూ లక్నో సూపర్ జెయింట్స్‌కు రెండేండ్లు కలిసి పనిచేసిన విషయం తెలిసిందే.

భారత జట్టు కోచ్‌గా ఉండాలని గంభీర్‌తో చర్చలు జరిపాం. టీ20 వరల్డ్ కప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని గంభీర్ భర్తీ చేస్తాడు' అని బీసీసీఐ వర్గాలు ఇదివరకే తెలిపాయి. ఐపీఎల్‌లో మెంటార్‌గా విజయవంతమైన గంభీర్ భారత జట్టులో సమూల మార్పులకు శ్రీకారం చుట్టడం ఖాయమనిపిస్తోంది. ముక్కుసూటి మనిషి అయిన గౌతీ నుంచి ముఖ్యంగా సీనియర్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చు.

### కెప్టెన్‌గా.. మెంటార్‌గా

రెండు ఐసీసీ ట్రోఫీ((2007 టీ20 కప్, 2011 వన్డే వరల్డ్ కప్)లు గెలిచిన భారత జట్టులో సభ్యుడైన గంభీర్ ప్రస్తుతం కోల్‌కతా నైట్ రైడర్స్ కు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఏడు సీజన్లు కోల్‌కతా కెప్టెన్‌గా వ్యవహరించిన గౌతీ.. లో కేకేఆర్‌ను రెండుసార్లు (2012, 2014) చాంపియన్‌గా నిలిపాడు. ఈసారి మెంటార్‌గా సొంత గూటికి వచ్చీ రాగానే ట్రోఫీ సాధించిపెట్టాడు. అయితే.. ఫ్రాంచైజీ క్రికెట్ హిట్ ఫార్ములాతో భారత జట్టును చాంపియన్‌గా తీర్చిదిద్దాలని గౌతీ భావిస్తున్నాడు.

## భారత్ ఫైనల్ ఆడడం ఖాయం



టీ20 వరల్డ్ కప్‌లో జోరుమీదున్న భారత జట్టు కు అసలు సవాల్ ఎదురవ్వనుంది. మెగా టోర్నీలో సూపర్ 8 మ్యాచ్‌లు కరీబియన్ గడ్డపై జరుగనుండడమే అందుకు కారణం. అమెరికా పిచ్‌లపై ఆడలేకపోయిన టీమిండియా టాప్ గన్స్ బ్యాట్ ఝులిపించాలని అంతా కోరుకుంటున్నారు. సూపర్ 8 ఫైట్ కోసం రోహిత్ సేన సిద్ధమవుతున్న వేళ న్యూజిలాండ్ మాజీ ఆటగాడు స్టీఫెన్ ఫ్లెమింగ్ భారత జట్టుపై ఆసక్తికర కామెంట్స్ చేశాడు. వరల్డ్ కప్ కోసం భారత బృందం ఎంపిక బాగుందని, సెలెక్టర్లు స్మార్ట్ జాబ్ చేశారని అతడు అన్నాడు. అంతేకాదు టీమిండియా సమతూకంగా ఉందని, విండీస్ గడ్డపై భారత స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని ఫ్లెమింగ్ అభిప్రాయపడ్డాడు. 'భారత జట్టును చూస్తుంటే ఫైనల్ ఆడడం ఖాయం అనిపిస్తోంది. ఎందుకంటే.. విండీస్ పిచ్‌లపై స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయించే చాన్స్ ఉంది. భారత సెలెక్టర్లు చాలా తెలివిగా నలుగురు స్పిన్నర్లను ఎంపిక చేశారు. సెమీఫైనల్, ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌ల్లో స్పిన్నర్లు ఉపయోగించుకోవచ్చు' అని ఫ్లెమింగ్ వెల్లడించాడు. కివీస్ సారథిగా హిట్ కొట్టిన ఫ్లెమింగ్ ఐపీఎల్‌లో కోచ్‌గా సక్సెస్ అయ్యాడు. అతడి ఆధ్వర్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా ఐదుసార్లు ట్రోఫీని కైవసం చేసుకుంది.





### కోహ్లీ ఫామ్ అందుకునేనా?

పొట్టి ప్రపంచకప్‌లో ఫేవరెట్ అయిన భారత్ లీగ్ దశలో అదరగొట్టింది. ఓటమన్నదే ఎరుగని రోహిత్ సేన 7 పాయింట్లతో గ్రూప్ ఏ టాపర్‌గా నిలిచింది. సూపర్ 8 స్టేజ్‌లో భారత్ జూన్ 20న అఫ్గనిస్థాన్‌తో.. ఆ తర్వాత బంగ్లాదేశ్.. ఆస్ట్రేలియాలతో తలపడనుంది. ఈ దశలో మూడింటా కనీసం రెండు మ్యాచ్‌లు గెలిస్తే సెమీస్ బెర్తు దక్కుతుంది. దాంతో, రోహిత్ బృందం సూపర్ 8లోనూ తమ జైత్రయాత్రను కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. ఓపెనర్‌గా విఫలమవుతున్న విరాట్ కోహ్లీ కరీబియన్ గడ్డపై జూలు విదిలించాలని మేనేజ్మెంట్ కోరుకుంటోంది. మిడిలార్డర్‌లో రిషభ్ పంత్, శివం దూబే, హార్దిక్ పాండ్యాలు రాణించడం భారత్‌కు కలిసి రానుంది. బౌలింగ్ యూనిట్‌లో కుల్దీప్ యాదవ్ ఉంటాడా? లేదా ? అనేది చూడాలి.

## ర్యాంకింగ్స్‌లో నాగల్ జోరు

**ఢిల్లీ, నేటిధాత్రి:**

భారత టెన్నిస్ సింగిల్స్ ఆశాకిరణం సుమిత్ నాగల్ ఏటీపీ ర్యాంకింగ్స్‌లో మున్ముందుకు దూసుకెళ్తున్నాడు. గతవారం కెరీర్ బెస్ట్ (77) ర్యాంకు సాధించిన నాగల్.. తాజాగా పెరుగియా చాలెంజర్ టోర్నీ ఫైనల్ చేరడంతో ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని 71వ ర్యాంకుకు చేరాడు. ఇదే అతడికి కెరీర్ బెస్ట్ ర్యాంకు కావడం విశేషం.





# ఏది మంచి? ఏది చెడు?



పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్ధం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది.

విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్జూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివారించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.

# బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

**ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో మంగళవారం రోజున ఉర్సు ఉత్సవాలు భాగంగా గంధాలను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాదులకు వస్త్రాలు సమర్పించరు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బిజిగిరి షరీఫ్ దర్గాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఈ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని ఇక్కడికి భక్తులు కులాలకు, మతాలకు, అతీతంగా ఇక్కడికి వచ్చి ముక్కులు చెల్లించుకుంటారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం , విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ వారు సహకల సౌకర్యాలు కల్పిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వుండాలని నియోజకవర్గంలోని ప్రజలంతా పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. వొడితల ప్రణవ్ వెంట దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య,కొల్లూరు కిరణ్, సుంకరి రమేష్, సజ్జు, మోలుగురి సదయ్య, సతీష్ రెడ్డి, పుల్లూరి సదానందం, సంపత్,రాహుల్, నాగభూషణం,కొమరయ్య, రాజకుమార్, రాచపల్లి రమేష్, వెంకటరెడ్డి, రాందాస్, రాములు, మల్లేష్ ,తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

**-డీఈవో కు వినతి పత్రం ఇచ్చిన టియుడబ్ల్యుజే ఐజేయు**



**వనపర్తి, నేటిధాత్రి :**
ప్రైవేట్ పాఠశాలల్లో విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియుడబ్ల్యుజే ఐజేయు వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డీఈవో కార్యాలయంలో మంగళవారంనాడు డి ఇ ఓ గోవిందరాజులు కు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం మాదిరిగా 2024 -25 విద్యాసంవత్సరానికి ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలనీ, ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్కులర్ జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన డీఈవో గోవిందరాజులు రెండు మూడు రోజుల్లో ప్రతి విలేకరి పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సీ నియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, విలేకరులు వనపర్తి జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ కుమార్, సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య ,ముంత రవి యాదవ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి 166వ వర్ధంతి వేడుకోలు




**కూకట్పల్లి, నేటిధాత్రి :**
ఝాన్సీ లక్ష్మీబాయి 166వ వర్ధంతి పురస్కరించుకొని కెపిహెచ్బి 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మె ల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ.... ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో మహిళలు రాజకీ యాల్లోకి రావాలి.. జనసేన అధినేత పవ న్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు అనిఅన్నా రు.రాజకీయ నాయకులు అంటే గొంతె సుకుని పడి పోవడం,నోటికొచ్చినట్లు తిట్టడం కాదని..చదువుకున్న వాళ్ళు పాలనాపరమైన విధానపరమైన పాల సీలపై అవగాహన కలిగిన మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చా రు.జనసేనాని.సాధారణ కుటుంబాల నుంచే అలాంటి మహిళలు వస్తారని పేర్కొన్నారు.రాజకీయాల్లో బాధ్యత కలిగిన మహిళా నాయకులు ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. తల్లి వంటి మహిళలే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకమని అన్నారు. పవన్ కళ్యాణ్ అన్న మాటలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకు లు,వీర మహిళలు, కార్యకర్తలు,తది తరులు పాల్గొన్నారు.

# కేజీవీబీ పాఠశాలలో బుక్స్ పంపిణీ చేసిన జెడ్పీటీసీ



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
టేకుమట్ల కేజీవీబీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సప్న ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించి చదువుకోవడానికి ప్రోత్సహించాలి ఎవరైతే కష్టపడి చదువుతారో వారు మంచి ఉన్నతమైన స్థానంలో ఉంటే వారి తల్లిదండ్రులకు ఆ పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకొచ్చిన వారు అవుతారు ప్రతి ఒక్కరూ ఇది దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమాదేవి వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు అందించాలి

**నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారస్తులపై పీడి యాక్ట్ కేసులు పెట్టాలి**




**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారస్తులపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని మంగళవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఇమ్మానుయేలు కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గుండాల మాజీ సర్పంచ్ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు కొమరం సీతారాములు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చెయ్యాలని, సకాలంలో రైతులకు బ్యాంకు రుణాలు అందేటట్లు చూడాలని, రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు మేనేజర్స్ కూడా రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పంట రుణాలు ఇవ్వాలనిబ్యాంకు మేనేజర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) గుండాల మండల అధ్యక్షులు బచ్చల సారన్న, గడ్డం లాలయ్య, పెండ కట్ల పెంటన్న, బానోతులాలు, ఇసం సుధాకర్, చింత కోటేష్, కల్తి ప్రమోద్, పొడుగు జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న కాంగ్రెస్

- మైనార్టీలకు కొమ్ముకాస్తూ హిందువులపై కక్ష సాధింపు
- పంజా విజయ్ కుమార్ పై ఆరోపణలు నిరాధారం
- రామాయంపేట పట్టణ బిజెపి సీనియర్ నాయకులు



**రామయంపేట (మెదక్), నేటిధాత్రి :**
దేశంలోనే మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని రామాయంపేట బిజెపి నాయకులు దామోదర్ రావు నవతు రాజు విలేకరుల సమస్యలు మాట్లాడారు, శారద ఫంక్షన్ హాల్ లో జరిగిన బిజెపి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ హెడ్ క్వార్టర్‌లో జరిగిన గో వద గోసంరక్షణ కోసం సంగ్ పరివార్బంధువులు ప్రజలు సంరక్షించడానికి జరిగిన ఘర్షణలో హిందూ బంధువులకు మైనార్టీ వర్గాల రాళ్ల దెబ్బలు కత్తిపోట్లు సంరక్షించవలసిన బాధితులపై లాఠీచార్జి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు హిందువుల పవిత్ర దైవంగా భావించే గోమాతను చట్ట విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా ఖాతరు చేయని వారిపై చర్యలు తీసుకోకుండా చేసిన వారిపై కేసులు పెట్టడం లాంటి చాట్ చేయడం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు సరికాదన్నారు అసలు సమస్య మాట్లాడవలసిన రామాయంపేట కాంగ్రెస్ నాయకులు హిందువులపై ఏమాత్రం జాలి చూపించకుండా మైనార్టీ వర్గాలకే వత్తాసు పలుకుతూ ప్రెస్ మీట్ ఇచ్చారన్నారు ఐక్యమత్యం లేని కాంగ్రెస్ పార్టీ మూడు చోట్ల వేర్వేరు వర్గాలతో మెదక్ ప్రజలు ఐక్యమత్యంగా ఉండాలనుకోవడం హాస్యాస్పదం అన్నారు గోసంరక్షణ పై మాట్లాడవలసిన హిందువుల కత్తిపూటపై మాట్లాడవలసిన కాంగ్రెస్ నిజాయితీపరుడైన నాయకుడు సామాజికవేత్త పాఠశాలలకు సహకరించి విద్యార్థులకు నడుము కట్టిన పంజా విజయ్ కుమార్ ను విమర్శించడం శోచనీయమన్నారు ఆయన మాట్లాడింది సరియైన విధానమే అయినా ముస్లిం మైనార్టీల ఓటు దండుకోవడానికి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హిందువుల ఓట్లే మూల కారణం అన్న విషయాన్ని మర్చిపోయారని అధిక సంఖ్యకులైన కెసిఆర్ కు పట్టిన గతి కాంగ్రెస్ కూడా పడుతుందని అడ్రస్ లేకుండాసమాధి అవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కటిక కార్తీక్,కవిత,కోడపర్తి నరేందర్,బండి గిరి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి బస్టాండ్ లో సమస్యలపై డీఎం కు వినతి పత్రం



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ మూత్రశాలలో మంచినీటి సౌకర్యం బస్టాండ్ సారిపోవడం లేదని ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదనంగా ప్లాటు ఫారాల నిర్మాణం చేపట్టాలని పట్టణ బిజెపిఅధ్యక్షులు బచ్చు రాం ఆధ్వర్యంలో వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని బస్టాండ్ లో మహిళల సమస్యలు పట్టించుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికుల సమస్యలు పరిష్కరించినచో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు బస్టాండ్ ను సందర్శించన వారిలో జిల్లా బిజెపి నాయకులు రామన్ గౌడ్ ఏర్పుల జ్ఞానేశ్వర్ యాదవ్ రాయన్న సాగర్ విజయ్ కుమార్ పిఎమ్ రాము శివ ఓం ప్రకాష్ చారి రాజనగరం రవి శంకర్ నాయక్ బిజెపి నాయకులు ఉన్నారు.

# వాజేడు ఎస్సైగా ఆర్. హరీష్ బాధ్యతలు



**డెస్క్, నేటిధాత్రి :**
ములుగు జిల్లా వాజేడు మండల ఎస్సైగా ఆర్. హరీష్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వెంకటేశ్వర రావును ములుగు ఎస్సైగా బదిలీ చేస్తూ ఐజి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ములుగు విఆర్ లో ఉన్న హరీశ్ ను వాజేడు ఎస్సైగా నియమించారు. ఈ మేరకు ఆయన భాద్యతలు స్వీకరించారు. అనంతరం సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు తక్షణమే వేతనాలు ఇవ్వాలి

- ఆరు నెలలుగా వేతనం లేక విలవిల ఆడుతున్న గ్రామపంచాయతీ కార్మికులు.
- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
టేకుమట్ల మండల కేంద్రంలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.... గ్రామపంచాయతీ కార్మికులు 6 నెలలుగా మాకు వేతనాలు ఇవ్వడం లేదు కానీ మాతో పనిచేయించుకుంటున్నారు ఆదివారం కూడా మాకుసెలవు ఇవ్వడం లేదని వర్షాకాలం మొదలైంది అనేక మురికి కాలువలు సాపు చేయవలసిన అవసరం ఉన్నది చేతులకు గ్లౌజులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నది మీ ఇష్టమైతే చేయండి లేకపోతే పోండి అని చెప్పేసి.. పంచాయతీ కార్యదర్శి అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు మూడు సంవత్సరాలుగా ఒక పైసా కూడా ఇవ్వకుండా 12000 వెయ్యిల కోట్ల రూపాయలను దారి మళ్ళించింది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ పంచాయిలు నడిచే పరిస్థితి కొనసాగింది ఒక పౌరుడికి నెలకు 16 రూపాయలు గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం కట్టించవలసిన అవసరం ఉన్నది కానీ అలా చేయకుండా గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను విస్మరించింది ఇంటి పన్నులు ఇస్తేనే నల్ల పనులు ఇస్తేనే నీళ్లు వస్తాయని పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు బెదిరిస్తున్నారు లేకపోతే మీకు నీళు రావని కరకండిగా చెప్పేస్తున్నారు కొన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులకు సంవత్సరంగా వేతనాలు కూడా రావడం లేదు గ్రామపంచాయతీ కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారు ఏ పశువు చచ్చిన గ్రామపంచాయతీ కార్మికులేశుభ్రం చేయాలి ఇచ్చిన అర కొర వేతనాలు కూడా సకాలంలో ఇయ్యకుండా ఇబ్బంది పెడుతున్నారు. గ్రామపంచాయతీలో కొన్ని గ్రామాల్లో చెత్త కోసం తిరగాల్సిన ట్రాక్టర్లు తిరగడమే బంద్ చేసిన డీజిల్ లేక అల్లాడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.

# సీతక్క సేవలకు చిరకాలం రుణపడి ఉంటాం

- అడగ్గానే హక్కున చేర్చుకునే నైజం మన సీతక్క కే సొంతం..!
- నర్సింహాసాగర్ గ్రామ ప్రజలు..!



**మంగపేట, నేటిధాత్రి :**
ఊరుకు బస్సు కావాలని అడగ్గానే వెంటనే స్పందించి ఒక్కరోజు కాల వ్యవధిలో బస్సు ని ప్రారంభించడముపై నర్సింహాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయ కులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై హర్షం వ్యక్తపరచారు తమ సమస్యలపై వెంటనే స్పందిస్తున్న మంత్రి సీతక్క కి రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు కొనియాడా రు. కార్యక్రమములో ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటినేని హరికృష్ణ,మండల పార్టీ ఉపాధ్యక్షులు గాదె శ్రావణ్,మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,జిల్లా బిసి సెల్ ప్రధానకార్యద ర్శి కాటబొయిన నర్సింహారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోకు సత్యం,గూడూ రు రామ్మూర్తి,అన్నల వెంకన్న,శేషగిరి,నర్సింహారావు,గుడురి రవి,బుచ్చి రాములు, దోమల నరేందర్, కుంటా శంకర్,బండారి వెంకటేశ్వర్లు,ఉప్పలపాటి ప్రభాకర్, మూతినేని నర్సింహారావు,యూత్ నాయకులు,కొడమ్ శ్రీకంత్ బొడ సతీష్,నైనారపు రాజు,వెల్పులగణేష్,తదితరులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అధైర్య పడవద్దు

**ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదీ**



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు కడారి మాలతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని భూపాలపల్లి శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని ఇల్లు లేని పేదవాడికి లబ్ధి చేకూరుతుందని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అర్బన్ పట్టణ అధ్యక్షురాలు కడారి మాలతి జిల్లా ప్రధాన కార్యదర్శి వావిళ్ళ కోమల అర్బన్ ప్రధాన కార్యదర్శి జంబోజు పద్మ బట్టు శ్రీలత ఎద్దు పుష్ప నాలిక పరమేశ్వరి పద్మ శారద మంగ సారక్క మహిళా కౌన్సిలర్లు రేణుక రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**ఎంపీపీ సిద్దరాములు.**



**నిజాంపేట, నేటిధాత్రి :** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుపై చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ ఆలయం వద్ద మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ లో జరిగిన అల్లర్లు కొందరు కావాలని సృష్టించారని అన్నారు. అలాగే ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై బీజేపీ నాయకుడు, స్థానిక జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మాట్లాడడం సరైనది కాదని చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారుతి, నసీరోద్దీన్, పంజా మహేందర్, నరేందర్, అమర్ సేన రెడ్డి, వినోద్, వెంకటేష్ గౌడ్, లింగం గౌడ్ తదితరులు ఉన్నారు.

# నారాయణరెడ్డి ఖబర్దార్, మైనారిటీల ఆగ్రహం

**మహాదేవపూర్- నేటిధాత్రి :**
అమాయక ముస్లిం లకు పరామర్శల పేరుతో ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయడం బిజెపి నాయకుడు చల్ల నారాయణరెడ్డి మానుకోవాలని, పూటకు పార్టీ మారే నీకు మంథని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఖబర్దార్ అంటూ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజబాబు వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కి పరామర్శ పేరుతో వచ్చి, అలాగే బక్రీద్ పండుగ రోజు పలువురు మైనారిటీలకు పరామర్శన పేరుతో మంత్రి శ్రీధర్ బాబు అలాగే కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తూ జిల్లా మైనారిటీ శాఖ అలాగే మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో, పత్రికా ప్రకటనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ అహ్మద్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్ మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు చెప్పిన హామీలు అప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు, అసలు నారాయణరెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తి అని ఎద్దేవా చేసారు, మండలంలో మైనార్టీలు నివసిస్తున్న గృహాలు అన్ని శ్రీధర్ బాబు శ్రీపతిరావు హయాంలో అందించినవి అన్న విషయం మీకు తెలవదా, 20 సంవ త్సరాలు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు శ్రీధర్ బాబు అప్పుడు ఎలా మంచివాడు, ఇప్పుడు ఎలా చెడ్డవాడుగా మారాడు అనేది మీ విజ్ఞతకే వదిలి పెడుతున్నామ ని అన్నారు. మహదేవ్పూర్ మండలం తో పాటు మంథని నియోజకవర్గంలో పరామర్శల పేరుతో అమాయక ముస్లిం ల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తే సహించేది ఉండదని ఈ సందర్భంగా మైనారిటీ జిల్లా శాఖ చల్ల నారాయణరెడ్డి కి హెచ్చరించింది. మహదేవ్పూర్ తో పాటు నియోజకవర్గ ముస్లిం అంతా శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారన్న విషయం గుర్తుపెట్టుకోవాలని మైనారిటీల మైనారిటీ శాఖ తేల్చి చెప్పింది. రోజుకు 500 లారీలు అనుమతు లేకుండా పోయినప్పుడు టిఆర్ఎస్ జాతీయ నాయకుడుగా చలామనైతున్న చల్ల నారాయణరెడ్డి ఏం చేశాడని ఈరోజు మంత్రిని విమర్శించే స్థాయికి ఎదిగాడా అని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు అన్నారు. ఇసుక రవాణాకు పురుడు పోసింది టిఆర్ఎస్ పార్టీ అన్న విషయం నారాయణరెడ్డి మర్చిపోయాడని ఆనాడు టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు లారీల ప్రమాదంలో మృతి చెందిన వారిని ఎందుకు పరామర్శించలేదని, పరామర్శల పేరుతో చిల్లర రాజకీయాలకు దారిసీ తీసే ప్రయత్నం చేస్తే మంథని నియోజకవర్గ ప్రజలు ఎవరు నమ్మే ప్రసక్తి లేదని, ఎమ్మెల్యే టికెట్ కోసం వారానికి రెండు పార్టీలు మారిస్తే కనీసం 100 ఓట్లు రాలేదని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు, మరొక్కసారి నిజాయితీకి మారుపేరుగా ఉన్న రాష్ట్ర మంత్రిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే గ్రామాల్లో నారాయణరెడ్డి కి తిరిగి ఇచ్చే పరిస్థితి ఉండదని, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు ఘాటైన సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, ఎండి నయుమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోహెల్, మెహరాజ్, రఉఫ్, మొఖిద్ అలీమ్,ఉబెద్,లు ఉన్నారు.



**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999